




www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 4 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 258 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కేసీఆర్ రాజీనామాకు గవర్నర్ ఆమోదం..



# హస్తందే.. హవా



## అసెంబ్లీ ఎన్నికల్లో 64 సీట్లతో కాంగ్రెస్ ఘన విజయం

- -కారు బోరు.. కాంగ్రెస్‌దే జోరు
- -ఇక రేవంతు నేటి ఉదయం సీఎల్పీ భేటీ..
- -6న రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం!
- -ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను తిరస్కరించిన ప్రజలు
- -తెలంగాణ ఇచ్చిన ఆ పార్టీకి పదేళ్ల తర్వాత అధికారం
- -కామారెడ్డిలో ఓడిన కేసీఆర్.. ఆరుగురు మంత్రులూ ఔట్
- -బీఆర్ఎస్‌కు ఊపిరిపోసిన గ్రేటర్ హైదరాబాద్, మెదక్
- -8 సీట్లకు ఎగబాకిన బీజేపీ.. 19 చోట్ల రెండో స్థానం
- -ఆ పార్టీ అగ్ర నేతలు సంజయ్, ఈటల, అర్వింద్,
- -రఘునందన్ ఓడినా కొత్త ప్రాంతాల్లో కమల వికాసం
- -అసెంబ్లీలో మళ్లీ సీపీఐ.. కూనంనేని గెలుపు
- -కొత్త శాసనసభలో తొలిసారి ఎమ్మెల్యేలు 47 మంది
- -కోడ్ ఉండగానే డీజీపీ అత్యుత్సాహం.. రేవంత్‌కు బొకే
- -ఈసీ ఆగ్రహం.. తొలగింపు.. కొత్త డీజీపీ రవిగుప్తా



హైదరాబాద్, డిసెంబర్ 3 (అక్షరం న్యూస్)
తన పథకాలే ఓట్లను కురిపిస్తాయని భావించారు! తాను ఎవరిని నిలబెడితే వారిని గెలిపిస్తారని అనుకున్నారు! అందుకే, ఆరేడుగురికి మినహా సిటింగులందరికీ టికెట్లు ఇచ్చారు! తెలంగాణ అంటే నేను.. నేనంటే తెలంగాణ అన్నారు! కానీ, కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు తిరస్కరించారు!! మీరు అడిగిన దానిని.. మీకు కావాల్సిన దానిని నేను ఇవ్వను.. నేను ఇచ్చిన దానినే మీరు తీసుకోవాలనే వైఖరికి చెక్ పెట్టారు



# ప్రజాతీర్పును శిరసావహిస్తాం

- -ఫలితాలు నిరాశపర్చినా.. బాధేమీ లేదు
- -ఇది స్పీడ్ బ్రేకర్ మాత్రమే.. మరింత వేగంగా తిరిగొస్తాం
- -అనుకున్న స్థాయిలో సీట్లు రాలేదు.. తప్పులను సమీక్షించుకుంటాం
- -కొత్త ప్రభుత్వానికి సహకరిస్తాం.. ప్రతిపక్ష పాత్రను సమర్థంగా నిర్వర్తిస్తాం
- -కాంగ్రెస్‌కు కంగ్రాట్స్.. బీఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు: కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 3 (అక్షరం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నిరాశపర్చినా బాధేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. తాము ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదని, ప్రజలు అప్పగించిన ప్రతిపక్ష పాత్రను సమర్థంగా నిర్వర్తిస్తామని చెప్పారు. ప్రతిపక్ష పాత్రలో నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తామని, కొత్త ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని స్పష్టంచేశారు. ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు తెలియజేశారు. అసెంబ్లీ ఫలితాల అనంతరం



## ముంచుకొస్తున్న మిచౌంగ్

రేపు ఏపీలోని నెల్లూరు- మచిలీపట్నం మధ్య తీరం దాటే చాన్స్

ఏపీ, ఒడిశాకు భారీ వర్ష సూచన భారత వాతావరణ విభాగం వెల్లడి



## నేడే తెలంగాణ సీఎల్పీ సమావేశం..?


హైదరాబాద్, డిసెంబర్ 3 (అక్షరం న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల సమావేశం ఆదివారం రాత్రి గచ్చిబౌలిలోని ఓ హోటల్‌లో జరుగనున్నది. సోమవారం సాయంత్రానికి తెలంగాణ సీఎం ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు అనుముల రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి తదితరులు పోటీ పడుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సీఎల్పీ సమావేశంపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది.



## డీజీపీ అంజనీకుమార్ సస్పెన్షన్

కోడ్ ఉల్లంఘించినందుకు ఈసీ చర్యలు

కొత్త డీజీపీగా రవిగుప్తా నియామకం





# కాషాయ భారతం

మూడు రాష్ట్రాల్లో బీజేపీ హవా..!

బీజేపీదే రాజ..స్థాన్!, ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్

ఎడారి రాష్ట్రంలో కమల వికాసం

బీజేపీకి బ్రహ్మాండమైన విజయం

అంతా తానై నడిపించిన నరేంద్ర మోదీ

కాంగ్రెస్ కొంపముంచిన విభేదాలు



జైపూర్, డిసెంబరు 3: రాజస్థాన్ ఓటర్లు సంప్రదాయాన్నే కొనసాగించారు. 'ఐదేళ్ల పరంపర'ను కొనసాగిస్తూ, మళ్లీ ప్రభుత్వాన్ని మార్చారు. కాంగ్రెసను తిరస్కరించి బీజేపీకి బ్రహ్మాండంగా పట్టం కట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపోటములపై ఎగ్జిట్‌పోల్స్ వేసిన అంచనాలకు తగినట్టే... బీజేపీ దూకుడు కొనసాగింది. ఉదయం 8గంటలకు ఓట్ల లెక్కింపు

# హస్తందే.. హవా

ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన కేసీఆర్‌కు పదేళ్ల అధికారం ఇక చాలనుకొని.. ఇప్పుడు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆదరించారు! ఎలాంటి శషభిషలూ లేకుండా కాంగ్రెస్‌కు పూర్తిస్థాయిలో అధికారాన్ని కట్టబెట్టారు! ఆ పార్టీని మేజిక్ మార్కు దాటించారు.

తెలంగాణ ఎన్నికల్లో 64 స్థానాలతో కాంగ్రెస్ ఘన విజయం సాధించగా.. బీఆర్ఎస్ 39 సీట్లు గెలిచింది. కెరటంలా ఎగసి పడిన బీజేపీ ఈసారి సింగిల్ డిజిట్‌కే పరిమితమైంది! కానీ.. గతంలో ఒకే సీటు నుంచి ఇప్పుడు 8కి ఎగబాకింది! ఫలితాల తర్వాత సీఎం అభ్యర్థిని నిర్ణయించడంలో తీవ్ర జాప్యం చేసే కాంగ్రెస్ ఈసారి ప్రాప్తకాలజ్ఞత ప్రదర్శించింది! కాబోయే సీఎం రేవంతేనని సంకేతాలిచ్చింది. సోమ వారమే సీఎల్పీ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఆరో తేదీనే రేవంత్ ప్రమాణ స్వీకారమూ ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 64 స్థానాలతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. బీఆర్ఎస్ కేవలం 39 స్థానాలకే పరిమితమైంది. ప్రత్యామ్నాయంగా తెరపైకి వచ్చిన బీజేపీ ఎనిమిది సీట్లనే గెలిచింది. ఈ ఎన్నికల్లో సంచలనాలు, అనేక విశేషాలూ నమోదయ్యాయి. ఇటు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను.. అటు కాబోయే సీఎం రేవంత్ రెడ్డిని ఏకకాలంలో కామారెడ్డిలో ఓడించిన బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణా రెడ్డి డబుల్ జెయింట్ కిల్లర్‌గా నిలిచారు. ఇక, కాంగ్రెసతో జతకట్టిన సీపీఐకి ఫలితం దక్కింది! ఆ పార్టీ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి విజయం సాధించారు. ఇక, రెండేసి స్థానాల్లో పోటీ చేసిన సీఎం కేసీఆర్, రేవంత్ రెడ్డి, ఈటల రాజేందర్‌ల్లో ఈటల రెండుచోట్లా ఓడిపోగా.. కేసీఆర్, రేవంత్‌లకు ఒక్కోచోట ఎదురు దెబ్బ తగిలింది. అలాగే, ఆరుగురు మంత్రులు కూడా విజయం ముంగిట బొక్కబోర్లా పడ్డారు. ఇక, ఈసారి అసెంబ్లీ నవతరంతో కళకళలాడనుంది.

గ్రామాల్లో కాంగ్రెస్.. రాజధానిలో బీఆర్ఎస్

గ్రామీణులు కాంగ్రెసకు పట్టం కడితే.. సీమాంధ్రులు, రాజధానివాసులు బీఆర్ఎసకే మరోసారి జైకొట్టారు. అందుకే, మెదక్, గ్రేటర్ హైదరాబాద్ మినహా మిగిలిన రాష్ట్రమంతా కాంగ్రెస్ అత్యధిక సీట్లను సాధించింది. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో బీఆర్ఎస్ కేవలం ఒక్కొక్క స్థానంలో గెలవడం గమనార్హం. అలాగే, ఆ పార్టీకి గట్టి పట్టున్న ఉమ్మడి మహబూబ్‌నగర్, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో కేవలం రెండేసి సీట్లను మాత్రమే గెలిచింది. బీఆర్ఎసను పూర్తిస్థాయిలో ఆదుకున్నది సీఎం కేసీఆర్ సొంత జిల్లా మెదక్‌తోపాటు గ్రేటర్ హైదరాబాద్ మాత్రమే! మెదక్ జిల్లాలో పదింట ఏడు స్థానాలను బీఆర్ఎస్ గెలుచుకోగా.. గ్రేటర్ హైదరాబాద్‌లోని 24 సీట్లలో ఏకంగా 16 స్థానాల్లో బీఆర్ఎస్ విజయ దుందుభి మోగించడం విశేషం. సీమాంధ్రులు అత్యధికంగా ఉన్న నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు పెద్దఎత్తున విజయం సాధించారు. మజ్లిస్ ఇక్కడ తన ఏడు సీట్లను నిలబెట్టుకోగా.. బీజేపీ సిటింగ్ స్థానాన్ని దక్కించుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదు. కరీంనగర్ జిల్లాలోని 13 స్థానాల్లో ఐదింట బీఆర్ఎస్ విజయం సాధించింది. ఇక, సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్న ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని 11 నియోజకవర్గాల్లో పదింట కాంగ్రెస్ కూటమే ఘన విజయం సాధించింది.

ఓటమి సంకేతాలు సుస్పష్టం!

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెసకు అనుకూల పవనాలు వీస్తున్నాయనే సంకేతాలు కొద్ది రోజుల ముందు నుంచే వీస్తున్నాయి. ధరణి సమస్యలు పరిష్కరించకపోవడంబీ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వకపోవడంబీ దళిత బంధును కొందరికే పరిమితం చేయడం, టీఎసపీఎస్సీ వరుస లీకేజీలు వంటి కారణాలతో కేసీఆర్‌పై ప్రజల్లో ఆగ్రహం పెల్లుబుకుతోందనే ప్రచారం జోరుగానే సాగింది. సరిగ్గా అదే సమయంలో, సీఎం కేసీఆర్‌కు వరుస ఎదురు దెబ్బలు తగలడం మొదలైంది. ప్రకృతి కూడా ఆయనకు ప్రతికూల సంకేతాలను పంపింది. గ్రూప్–2 పరీక్షను వాయిదా వేయడంతో ప్రవళిక అనే అభ్యర్థిని షెడ్యూలుకు కొద్ది రోజుల ముందు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర ప్రభావాన్నే చూపింది. ఆ తర్వాత కొద్ది రోజులకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం, అన్నారం బ్యారేజీలోనూ సమస్య రావడం బీఆర్ఎస్ అవకాశాలను భారీగా దెబ్బతీసింది. నిజానికి, నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ఉద్యమం జరిగింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో నీళ్లకుబీ టీఎసపీఎస్సీ లీకేజీలతో నియామకాల నినాదానికి కాలం చెల్లినట్లు ప్రజలు భావించారు. బీఆర్ఎస్ హయాంలో అప్పులు రూ.ఐదు లక్షల కోట్లకుపైగా చేరాయనే ప్రతిపక్షాల విమర్శలతో నిధుల నినాదమూ నిర్వీర్యమైందనే ప్రచారం జరిగింది. వెరసి, కేసీఆర్ ప్రభుత్వ పథకాల కంటే కూడా వైఫల్యాలకే విస్తృత ప్రచారం లభించింది. అలాగే, ఈటల, పొంగులేటి, తుమ్మల తదితర నాయకులను వదులుకోవడమూ బీఆర్ఎస్ పరాజయానికి కారణాల్లో ఒకటిగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వరుసగా మూడోసారి సిటింగులందరికీ టికెట్లు ఇవ్వడమే బీఆర్ఎస్ ఘోర పరాజయానికి ప్రధాన కారణమని చెబుతున్నారు. సిటింగులను మార్చిన మెజారిటీ స్థానాల్లో ఆ పార్టీ విజయం సాధించడాన్ని ఇందుకు ఉదాహరణగా చూపిస్తున్నారు.

బీజేపీ.. స్వయంకృతాపరాథం!

గత అసెంబ్లీ ఎన్నికల్లో వందకుపైగా స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయిన బీజేపీ.. రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ బాధ్యతలు చేపట్టడంతో అనూహ్యంగా పుంజుకున్న విషయం తెలిసిందే. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ఘన విజయంతోపాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ మంచి పనితీరు కనబరిచింది. దాంతో, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందని అంతా భావించారు. ఆ సమయంలోనే ఢిల్లీ మద్యం కుంభకోణం తెరపైకి వచ్చింది. ఆ స్కాంతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు వచ్చిన సీఎం కేసీఆర్ తనయ కవితను అరెస్టు చేయకపోవడంతో బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యాయనే ప్రచారం జోరుగా సాగింది. అదే సమయంలో, బండి సంజయ్‌ను పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పించారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయిన తర్వాత జరిగిన ఈ రెండు పరిణామాలతో ఆ పార్టీ ఒక్కసారిగా డీలా పడిపోయింది. అదే సమయంలో, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్ తదితరులు పెద్దఎత్తున పార్టీని వీడడంతో బీజేపీ బలహీనపడిందనే సంకేతాలు ప్రజల్లోకి వెళ్లాయి. ఈ ఎన్నికల్లో పార్టీ అగ్ర నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్ ఓడిపోయినా.. ఎనిమిది స్థానాల్లో విజయ ఢంకా మోగించడమే కాదు.. మరో 19 నియోజకవర్గాల్లో రెండో స్థానంలో నిలిచింది. గత ఎన్నికలతో పోలిస్తే ఓట్ల శాతం కూడా రెట్టింపు అయింది. సిటింగ్ స్థానాలైన దుబ్బాక, హుజూరాబాద్‌లను కోల్పోయినా.. కొత్తగా ఏడు నియోజకవర్గాల్లో విజయం సాధించడం ఆ పార్టీకి పెద్ద ఊరట. కానీ, బండి సంజయ్‌ను అధ్యక్షుడిగా ఉంచి ఉంటే ఈసారి ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వచ్చి ఉండేవని ఆ పార్టీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## కాషాయ భారతం

మొదలైనప్పటి నుంచీ బీజేపీ ఆధిక్యతే కనిపించింది. గహ్లోత్ మంత్రివర్గంలోని 25మందిలో 17మంది ఓటమిపాలయ్యారు. అశోక్ గహ్లోత్ తన పదవికి రాజీనామా చేశారు. గవర్నర్ కల్రాజ్ మిశ్రాను కలిసి తన రాజీనామా లేఖను అందించారు. ఓటరు తీర్పును అంగీకరిస్తున్నానన్న ఆయన.. ఫలితాల తీరు తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని వ్యాఖ్యానించారు. సర్దార్‌పుర నియోజకవర్గంలో ఆయన విజయం సాధించారు.

కాగా, తొలి రౌండ్లలోనే బీజేపీ గెలుపు ఖాయం కావడంతో రాజధాని జైపూర్‌లోని ఆ పార్టీ కార్యాలయం సందడితో నిండిపోయింది. కాంగ్రెస్ అవినీతి ప్రభుత్వాన్ని రాజస్థాన్ ఓటర్లు తిరస్కరించారని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధ్వాన్న పాలనను తిరస్కరించి.. కేంద్రంలోని బీజేపీ సుపరిపాలనకు రాజస్థాన్ ప్రజలు పట్టం కట్టారని మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నాయకురాలు వసుంధరా రాజే అన్నారు. అంతా ఊహించినట్టే అంతర్గత పోరు కాంగ్రెస్ పార్టీని కోలుకోలేని దెబ్బ తీసిందని ఫలితాల సరళి తేటతెల్లం చేసింది. సొంత పార్టీ ప్రభుత్వంపైనే యువనేత సచిన్ పైలట్ పోరాటం, అధికార మార్పునకు ప్రయత్నించిన అధిష్ఠానంపై గహ్లోత్ తిరుగుబాటు.. వెరసి.. హస్తం ఆశలను పుట్టి ముంచాయి. గుజ్జర్లు బలంగా ఉన్న తూర్పురాజస్థాన్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ దెబ్బతింది. ఇక్కడ ఉన్న 59 సీట్లలో బీజేపీ అత్యధికంగా 38 స్థానాలు గెలిస్తే కాంగ్రెసకు 19 సీట్లే దక్కాయి. సచిన్ పైలట్ టోంక్‌లో విజయం సాధించారు.

మోదీ విజయమిది...

బీజేపీ.. మోదీ చరిష్మాను నమ్ముకుని ముందుకెళ్లింది. “అద్భుతమైన మోదీ పాలనకు, అధ్వాన్నమైన గహ్లోత్ పాలనకు మధ్య సమరమిది” అంటూ ఆ పార్టీ ప్రచారభేరి మోగించింది. సీఎం ఎవరో ప్రకటించకుండానే బీజేపీ ఎన్నికలకు సిద్ధమైంది. రాజే వ్యవహార శైలి నచ్చని బీజేపీలోని అసమ్మతి గ్రూపులను ఒక్కటి చేయడానికి అనుసరించిన ఈ వ్యూహం బాగానే పనిచేసిందని ఫలితాల తీరు స్పష్టం చేసింది.. గుజ్జర్లు, రాజపుత్రులు బీజేపీ వెంట నిలబడ్డారు. ఉదయపూర్‌లో కన్హయలాల్ అనే దర్జీని మహ్మద్ రియాజ్ అత్తారీ హత్యచేసిన ఉదంతాన్ని తన ప్రచారంలో మోదీ పదేపదే ప్రస్తావించారు.

రాజే ‘రాణి’ంచేనా?

ముఖ్యమంత్రి రేసులో రాజే పేరు వినిపిస్తోంది. అధిష్ఠానం ఆమోదిస్తే రాజే మూడోసారి సీఎం అవుతారు. అయితే, బీజేపీ మ్యాజిక్ మార్కు(100)ను దాటిన నేపథ్యం లో సీఎం పదవిపై రాజే ఆశలు నీరుగారినట్టేనని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో అనూహ్యంగా మహంత్ బాలక్‌నాథ్ పేరు ఇప్పుడు తెరపైకి వచ్చింది. ‘రాజస్థాన్ యోగి’గా బాలక్‌నాథ్‌ను ప్రచారం చేస్తున్నారు. యూపీ ఆదిత్యనాథ్ యోగి నమూనాను రాజస్థాన్‌లో అనుసరించబోతున్నారన్న వార్తలు ఆసక్తి రేపుతున్నాయి.

మరో నాలుగైదు నెలల్లో... పార్లమెంటు ఎన్నికలు! ఇప్పు డు... మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని విజయం! దక్షిణాదిని మినహాయిస్తే... మిగిలిన భారతంలో అత్యధి క భాగంలో ఎగురుతున్న కాషాయ పతాకం! ఈ ఊపు, ఇదే ఉత్సాహం ఇలాగే కొనసాగితే... 2024లో మరోసారి కేంద్రంలో బీజేపీ గెలుపు తథ్యమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. బీజేపీ ‘అగ్ర ద్వయం’ నరేంద్ర మోదీ, అమిత్ షాల వ్యూహరచన, ప్రచార ధాటి ముందు కాంగ్రెస్ తేలిపోతోంది. బీజేపీ జాతీయ వాదాన్ని కాంగ్రెస్ సైద్ధాంతిక అస్త్రాలు ఎదుర్కోలేకపోతున్నాయి. రాహుల్, ప్రియాంక కలిసినా మోదీ జనాకర్షణ ముందు నిలవలేకపోతున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీసగఢ్ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలు స్పష్టంగా కనిపించాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. 3 ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ విజయం దేశవ్యాప్తంగా ఆ కార్యకర్తల్లో కొత్త ఊపు తెచ్చింది. ఇక... వచ్చేనెల 22న అయోధ్యలో భవ్యమైన రామమందిరాన్ని ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. దీంతో బీజేపీకి కొత్త శక్తి లభిస్తుందని భావిస్తున్నారు. 2018లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీసగఢ్‌లో గ్రామీణ, పట్టణ, దళిత, ఆదివాసీ ఓట్లను బీజేపీ కోల్పోయింది. 2023 నాటికి మళ్లీ ఆ ఓటుబ్యాంకును సొంతం చేసుకోగలిగింది. మధ్యప్రదేశ్‌లో 49%, ఛత్తీసగఢ్‌లో 46%, రాజస్థాన్‌లో 42% ఓట్లను పొందగలిగింది. సార్వత్రిక ఎన్నికల్లోనూ ఈ లెక్కలు కీలకం కాబోతున్నాయి. నిజాని కి.. 2018లో ఈ 3 రాష్ట్రాల్లో బీజేపీ ఓడిపోయినా, ఆ తర్వాత కొన్ని నెలలకే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో భారీ విజయాన్ని నమోదు చేసింది. రాజస్థాన్‌లో మొత్తం ఎంపీ స్థానాలను ఎన్డీ యే క్లీన్‌స్వీప్ చేసింది. ఇక... మధ్యప్రదేశ్‌లో 29కిగాను 28, 11లో 9 చోట్ల నెగ్గింది. అప్పట్లో అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా ఇదీ పరిస్థితి.

దక్షిణాదిపైనా నజర్...

ప్రస్తుతం దక్షిణాదిలో ఒక్క రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలో లేదు. ఈ ఏడాది మే నెలలో జరిగిన ఎన్నికల్లో కర్ణాటకలో ఓటమిపాలైంది. తమిళనాడు, కేరళలో ఆ పార్టీ ఉనికి నామమాత్రమే. ఇక... తెలంగాణలో ఒక దశలో మంచి ఊపుమీదున్న ఆ పార్టీ, అసెంబ్లీ ఎన్నికల నాటికి నీరుగారిపోయింది. ఏపీలోనూ అంతంత మాత్రంగానే ఉంది. ఇకపై... దక్షిణాదిలోనూ వీలైనన్ని ఎక్కువ సీట్లు సాధించేందుకు ప్రయత్నిస్తామని పార్టీ వర్గాలు తెలిపాయి. కర్ణాటకలో మాజీ సీఎం యడియూరప్ప కుమారుడు విజయేంద్రను బీజేపీ రాష్ట్ర అ?ధ్యక్షుడిగా నియమించడం ద్వారా లింగాయత్ వర్గాల్లో కోల్పోయిన బలాన్ని తిరిగి పొందుతామంటున్నారు. తమిళనాడులో అన్నాడీఎంకేతో పొత్తు కోసం మళ్లీ తెర వెనుక చర్చలు జరుగుతున్నాయని తెలుస్తోంది. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలనాటికి బీఆర్ఎస్ అంతర్గత విభేదాల్లో చిక్కుకుని మరింత బలహీనపడుతుందని... అప్పుడు కాంగ్రెసకు తామే ప్రధాన పోటీదారు అయ్యేలా బీజేపీ వ్యూహం రచిస్తున్నట్లు సమాచారం. ఇక... ఏపీలో వైసీపీ పట్ల పెరుగుతున్న ప్రజా వ్యతిరేకత, చంద్రబాబు అరెస్టు తర్వాతి పరిణామాలు, టీడీపీ బలపడుతున్న తీరు తమ దృష్టికి వచ్చిందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. లోక్‌సభ ఎన్నికల నాటికి టీడీపీ, జనసేన, బీజేపీ కలిసే అవకాశాలున్నాయని కమలం పార్టీ నేత తెలిపారు.

## ప్రజాతీర్పును శిరసావహిస్తాం

ఆదివారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. గత 100 రోజులుగా పార్టీ అభ్యర్థుల విజయానికి శ్రమించి, కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు వినమ్రపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు. 60 లక్షల మంది బీఆర్ఎస్ కుటుంబసభ్యులు బాగా కష్టపడ్డారని, పార్టీ కార్యకర్తలు, నాయకుల కృషి వల్లనే 39 సీట్లు గెలిచామని అన్నారు.

గతంలో కంటే ఎక్కువ సీట్లు వస్తాయని ఆశించామని, సీట్లు తక్కువగా రావడానికి కారణాలపై సమీక్షించుకుంటామని స్పష్టంచేశారు. గత పదేండ్లుగా ప్రభుత్వాన్ని ఎంత సమర్థంగా నడిపించామో.. ప్రతిపక్షంగా కూడా అంతే సమర్థంగా పనిచేస్తామని చెప్పారు. ఎదురుదెబ్బలను గుణపాఠంగా తీసుకొని నేర్చుకోవాల్సినవి నేర్చుకొని ముందుకు పోతామని స్పష్టంచేశారు. 23 ఏండ్లలో ఎన్నో ఎదురుదెబ్బలు తగిలాయని, ఎత్తు పల్లాలు అన్నీ చూశామని వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అనే లక్ష్యాన్ని సాధించామని, ఇప్పటివరకు చేసిన పని పట్ల సంతృప్తి ఉన్నదని పేర్కొన్నారు. అడుగడుగునా అండగా ఉన్న కార్యకర్తలకు, నాయకులకు, పదేండ్లుగా సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

గెలుపు, ఓటములు సహజం

రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమని కేటీఆర్ పేర్కొన్నారు. స్థితప్రజ్ఞత అనేది రాజకీయాల్లో చాలా అవసరమని, గెలుపునైనా, ఓటమినైనా ఒకే రకంగా తీసుకోగలిగే ధీరోదాత్తత కేసీఆర్ తమకు నేర్పించారని చెప్పారు. కొంత బాధ ఉంటదని, బాధను దిగమింగి, గోడకు కొట్టిన బంతి ఎంత వేగంగా వెనక్కి వస్తదో అంతే వేగంతో వెనక్కి వచ్చినట్టుగా ప్రజల మన్ననలను తిరిగి పొందే విధంగా పనిచేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

గతంలో చేసిన దాని కంటే రెట్టింపు కష్టం చేస్తామని చెప్పారు. ఎవ్వరూ నిరాశకు లోనుకావాల్సిన, బాధ పడాల్సిన, అధైర్యపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఇలాంటివి జీవితంలో, రాజకీయాల్లో సర్వసాధారణమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని, ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వాన్ని బాగా నడపాలని మనసారా కోరుకుంటున్నామని చెప్పారు. కొత్త ప్రభుత్వాన్ని తొందర పెట్టే పని కూడా చేయబోమని, వారు ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు. ప్రజల పక్షాన, ప్రజల గొంతుగా, మరింత దృఢ సంకల్పంతో పనిచేస్తామని, కాంగ్రెస్ హామీల అమలు కోసం ప్రజల పక్షాన పోరాడుతామని చెప్పారు.

పోరాట స్ఫూర్తితో..

ఎన్నికల ఫలితాలు స్పీడ్ బ్రేకర్‌లు మాత్రమేనని, చిన్న ఎదురుదెబ్బ మాత్రమేనని కేటీఆర్ చెప్పారు. కొందరు మంత్రులు అనుహ్యంగా ఓటమిపాలయ్యారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ అన్ని సర్వశక్తులు ఒడ్డి పోరాటం చేద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సమీక్షలు, చిన్న మార్పులు, చేర్పులు చేసుకోవాల్సి ఉంటే చేసుకుందామని చెప్పారు. ఆనాడు ఎన్ని ప్రతికూలతల మధ్య ఉద్యమాన్ని నడిపామో మళ్లీ అదే రకమైన పోరాట స్ఫూర్తితో ధైర్యంగా ముందుకు పోదామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ శాసనసభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్‌కు ప్రజలు ప్రతి జిల్లాలో ప్రాతినిధ్యం కల్పించారని అన్నారు.

ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజాతీర్పు శిరోధార్యం కాబట్టి ప్రజాస్వామ్య ప్రక్రియలో పరిణతి ప్రదర్శించి కేసీఆర్ తన రాజీనామా పత్రాన్ని గవర్నర్‌కు పంపించారని తెలిపారు. ఎన్నికల ఫలితాలు చూస్తే.. వేవ్ లాగా లేదని, రాష్ట్రం అంతా ఒకేరకమైన ఫలితాలు రాలేదని, గ్రేటర్ హైదరాబాద్, మెదక్ జిల్లాలో బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఏకపక్షంగా తీర్పు ఇచ్చారని చెప్పారు.

దేవరకద్ర, తాండూరు, ఖానాపూర్‌లాంటి కొన్నిచోట్ల చాలా స్వల్ప మెజార్టీతో ఓడిపోయామని వివరించారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కానీ సింగరేణికిగాని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినంతగా ఎవ్వరు చేయలేదని, బోనస్, వారసత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ప్రైవేటీకరణను అడ్డుకున్నామని, కానీ అక్కడ కాంగ్రెస్ పార్టీకి అసాధారణమైన మెజార్టీ వచ్చిందని చెప్పారు. పార్టీ నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలతో మాట్లాడి ఓటమికి కారణాలను విశ్లేషిస్తామని తెలిపారు.

## డీజీపీ అంజనీకుమార్ సస్పెన్షన్

**హైదరాబాద్, డిసెంబర్ 3(అక్షరం న్యూస్):**

తెలంగాణ నూతన డీజీపీగా రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ అదనపు డీజీ రవిగుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల ఫలితాలు పూర్తిగా వెలువడకముందే పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన డీజీపీ అంజనీకుమార్ పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలుపడాన్ని ఎన్నికల కమిషన్ తీవ్రంగా పరిగణించింది.

ఇది ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమేనని పేర్కొంటూ ఆయనను సస్పెండ్ చేసింది. అదనపు డీజీలు మహేశ్ భాగవత్, సందీప్‌కుమార్‌జైన్‌కు నోటీసులు జారీ చేసిం ది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడం వల్లే వారిపై చర్యలు తీసుకున్నట్టు ఈసీ తెలిపింది.

## కేసీఆర్ రాజీనామాకు గవర్నర్ ఆమోదం..

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన రాజీనామా లేఖకు గవర్నర్ తమిళసై ఆమోదం తెలిపారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరే వరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఈ సందర్భంగా కేసీఆర్‌కు గవర్నర్‌కు సూచించారు.

### ముంచుకొస్తున్న మిచౌంగ్

భువనేశ్వర్, డిసెంబర్ 3: బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ఈ నెల 5న ఏపీలో తీరం దాటనున్నది. ప్రస్తుతం ఇది తీవ్ర వాయుగుండం నుంచి పెను తుఫాన్‌గా మారిందని భారత వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. 5న ఉదయం నెల్లూరు, మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశముందని తెలిపారు. ఈ సమయంలో గంటకు 80 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెల్లడించారు. తుఫాన్ ప్రభావంతో ఒడిశా, ఏపీలో భారీ వర్షాలు కురుస్తాయని, ఆయా రాష్ట్రాల అధికారులను అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. మరోవైపు 54 రైళ్లను రద్దు చేసినట్టు ఈస్ట్‌కోస్ట్ రైల్వే ప్రకటించింది.

## సిటీ ఓటు ప్రగతికే

**మహానగరంలోని అన్ని స్థానాల్లోనూ కారుదే హవా**

**29 నియోజకవర్గాల్లో 17 చోట్ల బీఆర్ఎస్ గెలుపు**

**2018లో 19 స్థానాలను గెలుచుకొన్న గులాబీ పార్టీ**

**గ్రామీణంలో అదనంగా రెండుచోట్ల బలపడిన కాంగ్రెస్**

**సిట్టింగ్ స్థానాలను నిలుపుకొన్న బీజేపీ, మజ్లిస్ పార్టీలు**

**హైదరాబాద్, డిసెంబర్ 3(అక్షరం న్యూస్):**

తొమ్మిదిన్నరేండ్ల హైదరాబాద్ అభివృద్ధికే మహానగర ఓటరు పట్టం కట్టాడు. బీఆర్ఎస్ సర్కారు హైదరాబాద్‌ను విశ్వనగరంగా నిలపడంలో చేసిన కృషికి ప్రతిఫలంగా గులాబీ పార్టీ అభ్యర్థులను ఓటుతో ఆదరించాడు. రాజకీయాలు ఎలా ఉన్నా.. పని చేసిన వారిని వెన్నుతట్టేలా తన తీర్పును ప్రకటించాడు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో గులాబీ పార్టీ హవా కొనసాగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీచినప్పటికీ.. హైదరాబాద్ మహానగరంలో మాత్రం బీఆర్ఎస్ దాదాపు పూర్తి ఆధిక్యాన్ని ప్రదర్శించింది. 29 అసెంబ్లీ నియోజకవర్గాలకుగానూ బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకంగా 17 చోట్ల విజయాన్ని నమోదు చేశారు. జిల్లాల్లో దూసుకుపోయిన కాంగ్రెస్ మాత్రం ఇక్కడ కేవలం 4 స్థానాలకే పరిమితం కాగా.. మజ్లిస్ ఏడు చోట్ల, బీజేపీ ఒక చోట తమ సిట్టింగ్ స్థానాలను మాత్రం కాపాడుకొన్నాయి.

అభివృద్ధి ఎజెండాగా తీర్పు

ప్రతిసారిలాగే హైదరాబాద్ మహానగరంలోని ఓటర్లు అభివృద్ధి ఎజెండాగా ఎన్నికల తీర్పు ఇచ్చారు. ఆనవాయితీగానే పనిచేసిన పార్టీవైపు మొగ్గు చూపా రు. 2014 ఎన్నికలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ 15 నియోజకవర్గాలు, ఉమ్మడి రంగారెడ్డిలోని 14 నియోజకవర్గాలు.. మొత్తం 29 నియోజకవర్గాల్లో సుమారు 93,03,448 మంది ఓటర్లు ఉండగా.. 50,53,181 మంది ఓటు హక్కు వినియోగించుకొన్నారు. అంటే 54.31శాతం పోలింగ్ నమోదయ్యింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కేవలం నాలుగు స్థానాలు మాత్రమే కైవసం చేసుకొన్నది. తెలుగుదేశం పార్టీ 11, కాంగ్రెస్ రెండు, బీజేపీ ఐదు స్థానాల్లో గెలవగా%ౌా% మజ్లిస్ ఏడు స్థానాలను గెలుచుకొన్నది. ఓట్ల వాటా చూస్తే.. బీఆర్ఎస్ 22.57 శాతం, టీడీపీ 20.90 శాతం, కాంగ్రెస్ 16.81 శాతం, బీజేపీ 12.39 శాతం, మజ్లిస్ 15.53 శాతంగా ఉన్నాయి.

నాలుగున్నరేండ్లలో గణనీయమైన అభివృద్ధి

తెలంగాణ ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చి న బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి నాలుగున్నరేండ్లలో నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది. దీంతో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు గులాబీ పార్టీకి బ్రహ్మరథం పట్టారు. ఆ ఎన్నికల్లో 29 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓట్ల వర్షం కురిసింది. ఆ ఎన్నికల్లో 29 నియోజకవర్గాలకుగానూ 1,28,10,212 మంది ఓటర్లు ఉండగా%ౌా% కేవలం 40.13 శాతం పోలింగ్ నమోదుతో 51,41,420 మంది ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకొన్నారు. ఈ ప్రజా తీర్పులో బీఆర్ఎస్ పార్టీ ఏకంగా 19 స్థానాలను కైవసం చేసుకొన్నది. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 41.26 శాతం ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ కేవలం రెండు స్థానాలకు మాత్రమే పరిమితం కాగా.. 19.80 శాతం ఓట్లు వచ్చాయి. బీజేపీ కేవలం ఒకే ఒక్క స్థానానికి పరిమితమై తన ఓటు శాతాన్ని 12.15 శాతంగా నమోదు చేసుకొన్నది. మజ్లిస్ తన ఏడు స్థానాలను నిలుపుకొని 9.05 శాతం ఓట్లను సాధించింది. దీనిని బట్టి అభివృద్ధి ఓటర్లను ఆకట్టుకున్నదని అర్థం చేసుకోవచ్చు.

అభివృద్ధిపై పెరిగిన అవగాహన

గతంతో పోలిస్తే హైదరాబాద్ మహానగరవాసుల్లో అభివృద్ధి పట్ల అవగాహన, సామాజిక స్పృహ గణనీయంగా పెరిగింది. జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రావడం, మౌలిక వసతులు భారీగా వచ్చి వాటి ఫలాలు కండ్లారా చూడటంతో నగర ప్రజలు అభివృద్ధికి ఆకర్షితులయ్యారు. సోషల్ మీడియాలో ఇతర నగరాల పరిస్థితి కూడా క్షణాల్లో తెలవడం, నగరాల మధ్య అభివృద్ధిపై బేరీజులు.. తద్వారా చర్చలు జరగడంతో ప్రభుత్వాల పని తీరు ఎలా ఉండాలి? అభివృద్ధితో జీవన ప్రమాణాలు ఎలా పెరుగుతాయనే విషయం సామాన్యుడికి సైతం అర్థమైంది. ఈ నేపథ్యంలో తొమ్మిదిన్నరేండ్లుగా హైదరాబాద్ మహా నగరాభివృద్ధి.. అదే తరుణంలో పొరుగున ఉన్న రాష్ట్రాల్లోని నగరాల పరిస్థితి.. అందునా బెంగళూరు నగరంలో మౌలిక వసతుల కల్పన లేక ఎలా డీలా పడిందనే వివరాలు అందరి స్పృహలో ఉన్నాయి. దీంతో రాజకీయాంశాల కంటే అభివృద్ధి అనేది ప్రజల్లో ప్రధాన ఎజెండాగా మారింది. అదే ఎన్నికల్లోనూ ఓటర్లను ప్రభావితం చేస్తుందని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో 29 నియోజకవర్గాల్లో ప్రజా తీర్పు కూడా తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి అద్దం పట్టేలా ఉన్నది. దీంతో మహానగర ఓటర్లు తిరిగి మరోసారి గులాబీ పార్టీని భారీస్థాయిలో ఆదరించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 29 స్థానాలకుగానూ 17 స్థానాలను కైవసం చేసుకొన్నది. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి మొగ్గు కనిపించినా.. మహానగర ఓటర్లు మాత్రం బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచారు. బీజేపీ తిరిగి అదే స్థానాన్ని నిలుపుకొన్నది. మజ్లిస్ తన ఏడు స్థానాలను కాపాడుకొన్నది. కాంగ్రెస్ మాత్రం మునుపటికంటే రెండు స్థానాలను అదనంగా గెలుచుకొని నాలుగు స్థానాలను తన ఖాతాలో వేసుకొన్నది. ఓట్ల శాతం పరిశీలిస్తే.. ఈ ఎన్నికల్లో 29 నియోజకవర్గాల్లో సుమారు 1.11 కోట్ల ఓటర్లకుగానూ 54.15 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఆదివారం రాత్రి వరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు ఇంకా పూర్తి కాలేదు. ఈ నేపథ్యంలో 28 స్థానాల్లో బీఆర్ఎస్ 39.57 శాతం ఓట్లు సాధించగా%ౌా% కాంగ్రెస్ 29.97 శాతం, బీజేపీ 19.99 శాతం ఓట్లు పొందింది. మజ్లిస్ 8.77 శాతం ఓట్లను సాధించుకొన్నది



# జిల్లా నుండి ఒకే ఒక్కడుగా...

- సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ఘనవిజయం
- కనీసం బిఆర్ఎస్ సీఎం సొంత జిల్లాలో సత్తా చాటాలని చూపిన బీఆర్ఎస్ కు ఎదురుదెబ్బ
- జిల్లాలో అసమానతకు గురైన హుస్నాబాద్ అసెంబ్లీ ఓటర్ల అనూహ్య తీర్పు
- జిల్లా నుండి పొన్నం ప్రభాకర్ కు మంత్రి పదవి వచ్చే ఛాన్స్...!





**హుస్నాబాద్/సిద్దిపేట,డిసెంబర్ 03(అక్షరంన్యూస్)**

తెలంగాణ ముఖ్యమంత్రిగా కొనసాగిన సీఎం కేసీఆర్ సొంత జిల్లాలో అణిచివేతకు, అసమానతకు గురైన హుస్నాబాద్ ఓటర్ల నుండి పరిణితి చెందిన తీర్పు వెలువడింది. హుస్నాబాద్ నుండి పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి విడుదల సతీష్ కుమార్ మీద పొన్నం ప్రభాకర్ 19,344 ఓట్ల ఆదిక్యంతో ఘన విజయం సాధించారు.

గత పది సంవత్సరాలుగా హుస్నాబాద్ సిద్దిపేట సీఎం సొంత జిల్లాలో ఉన్నప్పటికీ అనేక రకాలుగా వివక్షకు అనిచివేతకు గురైంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. జిల్లాలో కేవలం సిద్దిపేట మరియు గజ్వేల్ మాత్రమే గత పాలకులు తమ కంచుకోటలుగా నిర్మించుకోవడానికి తాపత్రయపడ్డారే తప్ప హుస్నాబాద్ లో ఎలాంటి అభివృద్ధి కి ఆలోచించలేకపోయారు. హుస్నాబాద్ నుండి పది సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న విడుదల సతీష్ కుమార్ కి బలంగా తన గలాన్ని అధిష్టానం వద్ద వినిపించేంత సత్త లేకపోవడం ఇక్కడ పెద్ద మైనస్ గా మారిపోయింది. దాంతో సహజంగానే జిల్లాలో హుస్నాబాద్ నియోజకవర్గం వెనుకబాటుతనానికి గురైంది. అలాగే గౌరెల్లి ప్రాజెక్ట్ నిర్వాసితుల విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు తో ప్రజా ఆగ్రహానికి గురయ్యారు.

మొత్తం హుస్నాబాద్ నియోజకవర్గంలో 2,5017 ఓట్లు పోల్ కాగా.. కాంగ్రెస్ కి 99769 ఓట్లు వచ్చాయి. గత అధికార బి ఆర్ ఎస్ కి 80228 ఓట్లు వచ్చాయి. బిఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ పై 19344 ఓట్ల మెజార్టీతో పొన్నం గెలుపొందారు. ఇక మిగతా విపక్షాలైన బిజెపి కి 8228 ఓట్ల తో స్వతంత్ర అభ్యర్థికి రమేష్ కు 5097 ఓట్ల తో డిపాజిట్ కోల్పోయారు.

**పొన్నం కు మంత్రి పదవి చాన్స్..**

సామాజిక వర్గ పరంగా చూసుకుంటే డిప్యూటీ సీఎం కి కూడా అర్హుడే..



సిద్దిపేట జిల్లా నుండి ఒకే ఒక్కడుగా హుస్నాబాద్ నియోజకవర్గం నుండి గెలిచిన పొన్నం ప్రభాకర్ ని మంత్రివర్గంలో తీసుకునే అవకాశం ఉంది. అంతేకాకుండా కెసిఆర్ సొంత జిల్లాలో కెసిఆర్ ను మరియు హరీష్ రావుకి చెక్ పెట్టాలంటే ఇక్కడి నుండి ఒక మెయిన్ పవర్ సెంటర్ రావాల్సిన అవసరం ఉంది. పొన్నం ప్రభాకర్ కి మంత్రి పదవి ఇవ్వడం వలన సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ ఉనికిని మరింత పెంచే అవకాశం ఉంటుంది. పొన్నం ప్రభాకర్ గతంలో కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ నుండి ఎంపీగా గెలిచి పనిచేసిన అనుభవం.. అలాగే తెలంగాణ కోసం తెలంగాణ ఎంపీల ఫోరం కన్వీనర్ గా పనిచేసి కొట్లాడిన తెగింపు. ఆంధ్ర ఎంపీ నుండి పెప్పర్స్ దాడిని ఎదుర్కొని గట్టిగా నిలబడిన ఈ గుండెకు రాజకీయ అనుభవం. ప్రజలతో మమేకం అయ్యే గుణం మంత్రి పదవి చేపట్టడానికి అదనపు అర్హతలుగా ఉపయోగపడతాయి. అలాగే సామాజిక సమీకరణాల దృష్ట్యా చూస్తే బీసీ వర్గం నుండి బలమైన నేతగా ఉన్నాం పొన్నం ప్రభాకర్ కి డిప్యూటీ సీఎం అయ్యే ఛాన్స్ కూడా ఉంది.

ఏది ఏమైనప్పటికీ అనిచివేతకు గురయ్యే ప్రజల నుండి ఎన్నటికైనా తిరుగుబాటు తప్పదని హుస్నాబాద్ ఓటర్లు గట్టిగా బి ఆర్ ఎస్ కి రుచి చూపించారు. జిల్లా నుండి ఒకే ఒక్కడుగా హుస్నాబాద్ నుండి గెలిచిన పొన్నం ప్రభాకర్ తమ చిరకాల ఆకాంక్షలు నెరవేర్చుతారని ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారు.

**హుస్నాబాద్ ఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత, సిద్దిపేట లో పొన్నం ప్రభాకర్ ప్రెస్ మీట్**

పదేళ్ల లో నిర్లక్ష్యానికి గురైన హుస్నాబాద్ నియోజక వర్గాన్ని ఈ ఐదేళ్ళ లో అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు.తనకు టిక్కెట్ ఇచ్చిన అధిష్టానానికి,తనను గెలిపించిన హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజలందరికీ చేతులు జోడించి నమస్కరిస్తున్నాను.తన గెలుపు హుస్నాబాద్ ప్రజలది. ప్రజాస్వామ్యాన్ని రక్షించు కోవాలనుకునే ప్రగతి శీల భావాలు గల హుస్నాబాద్ ప్రాంత ప్రజలది.పొన్నం ప్రభాకర్ సమస్యల పై కొట్లాడుతాడనే నమ్మకం ప్రజలకు ఉంది అన్నారు.



ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా హుస్నాబాద్ లో సమస్యలు ఉన్నాయన్నారు సమస్యలను అన్నిటిని కూడా ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటామని నమ్మకం తనకుందన్నారు.

# మంచిర్యాల,చెన్నూరు,బెల్లంపల్లి నియోజకవర్గాలలో
# కాంగ్రెస్‌ని గెలిపించిన ఓటర్లు

-మార్పు కోరుతూ..మంచి పాలన కోసం ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసిన ప్రజలు

-చెన్నూరులో బాల్క సుమన్,మంచిర్యాలలో నడిపెల్లి దివాకర్రావు,బెల్లంపల్లిలో దుర్గం చిన్నయ్య బిఆర్ఎస్ అభ్యర్థులు గోరంగా ఓటమి పాలు

-మంచిర్యాలలో కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు,చెన్నూరులో గడ్డం వివేక్, బెల్లంపల్లిలో గడ్డం వినోద్ లు కాంగ్రెస్ ఎమ్మెల్యేలుగా గేలుపు



**మంచిర్యాలబ్యూరో,డిసెంబరు3, (అక్షరం న్యూస్) :**

అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్లో చేతు గుర్తు కాబడిన కాంగ్రెస్ పార్టీ నుంచి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచారు.అలాగే మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ యొక్క చేతు గుర్తు కాబడిన కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు మంచిర్యాల ఎమ్మెల్యేగా గెలిచారు.అదే విధంగా బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి చేతు గుర్తు కాబడిన కాంగ్రెస్ పార్టీ నుంచి గడ్డం వినోద్ బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.ఆ క్రమంలో చూస్తే..చెన్నూరు సెగ్మెంట్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాల్క సుమన్ పై 37,189 ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యేగా గెలుపొందారు.ఆయనకు చెన్నూరు నియోజకవర్గం మొత్తంగా 85,916 ఓట్లు వచ్చాయి.అలాగే బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్య పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వినోద్ 36వేల 878 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచారు.అదేవిధంగా మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి వెరబెల్లి రఘునాథ్ పై చేతి గుర్తు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు 64 వేల 890 ఓట్ల భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచారు.ఆ నేపద్యంలో జిల్లాలోని ఆ మూడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు జిల్లాలోని ప్రజలు చేతి గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కనిపించింది.ముఖ్యంగా రాష్ట్రం,జిల్లా, నియోజకవర్గాలలో ఎమ్మెల్యే అభ్యర్థులను రాష్ట్ర పాలన తీరును మార్చాలని రాష్ట్ర జిల్లా




నియోజకవర్గాలలో పాలన తీరును సైతం మార్చాలని ఇంకా మంచి ప్రజా పాలన జరగాలంటే మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీ యొక్క చేతి గుర్తుకు ఓటు వేసి ఆ ఓటరు మహాశయులు వాళ్ల యొక్క అమూల్యమైన తీర్పును ఓట్ల రూపంలో భారత రాజ్యాంగ బద్ధంగా తెలిపారని చెప్పడంలో అసలు సందేహం లేదు.



## దివ్యాంగులకు వైరా లైన్స్ క్లబ్ చేయూత..



**ఖమ్మం/ వైరా డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)**

దివ్యాంగులకు అందరూ చేయూతని ఇవ్వాలని , వారికి సరియైన అవకాశాలు కల్పిస్తే వారు కూడా సామాన్యులు మాదిరిగానే అన్ని రంగాల్లో రాణిస్తారని లైన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వైరా భవిత కేంద్రంలోని విద్యార్థులు అయినటువంటి పలువురు దివ్యాంగులు గాజుల రూతు, బానోతు పూజిత, నికిత గుర్నాథం, విజయ్ వారి ఇండ్లకు తిరుగుతూ పండ్లు మరియు బ్రెడ్స్ పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడినారు. గతంలో కూడా పలు సందర్భాల్లో దివ్యాంగులకు వివిధ రకాలుగా చేయూతనిచ్చామని వివిధ రకాలుగా వారికిఆర్థిక సహాయాన్ని కూడా అందజేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కార్యదర్శి అబ్బూరి రమేష్, మండల ఐ.ఈ.డి ఉపాధ్యాయులు తాళ్లూరి రవికుమార్, తల్లితండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టా రాగమయి దయానంద్ గెలుపుతో రంగంబంజార లో కాంగ్రెస్ పార్టీ సంబరాలు..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 3( అక్షరంన్యూస్)**

తల్లాడ మండల రంగం బంజర్ గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగారంగ బంజర్ కాంగ్రెస్ నాయకులు జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్.జై రేవంత్ రెడ్డి. జై జై రేవంత్ రెడ్డి. జై పొంగులేటి జై జై పొంగులేటి.జై తుమ్మల జై జై తుమ్మల.జై మట్ట. జై జై మట్ట. అంటూ నినాదంతో ర్యాలీకి నిర్వహించారు. అనంతరం కేకులు కట్ చేసి మితాలను పంచిపెట్టారు.ఈ కాంగ్రెస్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి దేవరపల్లి శీను, ధర్మసోత్ దశరథ నాయక్, వడ్లమూడి మురళీకృష్ణ, షేక్ ఇలియాజ్, ఎస్ కే రఫీ,మడిపల్లి వసంతరావు, దూదిపాళ్ల వాసు, తాటి అప్పారావు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి పాలమూరు జిల్లాలో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ.

**14 స్థానాలకు గాను 12 స్థానాల్లో విజయం**
**రెండు స్థానాల కే పరిమితమైన బిఆర్ఎస్**
**ఓటమిపాలైన ఉమ్మడి జిల్లా మంత్రులు నిరంజన్ రెడ్డి . శ్రీనివాస్ గౌడ్.**
**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విజయోత్సవ సంబరాలు**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 3(అక్షరం న్యూస్)**

ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు జిల్లాలో మొత్తం 14 నియోజకవర్గాల గారు 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టంకట్టగా అధికార బిఆర్ఎస్ ను రెండు స్థానాల్లో ఆదరించారు జిల్లా కు చెందిన ఇద్దరు మంత్రులు నిరంజన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ లు పరాజయం ఆదివారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వివిధ కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాటుచేసి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను అధికారులు కట్టుదిట్టమైన భద్రత మధ్య కొనసాగించారు నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని అచ్చంపేట నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిపై గువ్వల బాలరాజు పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీ కృష్ణ 25వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు కొల్లాపూర్ నియోజక వర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి జూపల్లి కృష్ణారావు 24 వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు కల్వకుర్తి నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఆచారి పై కాంగ్రెస్ అభ్యర్థి కాంగ్రెస్ కసిరెడ్డి నారాయణరెడ్డి 6 పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు జిల్లా కేంద్రమైన నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్ రెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి 6 పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు వనపర్తి నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి మెగా రెడ్డి విజయం సాధించారు మహబూబ్నగర్ నియోజకవర్గంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ పై కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నం శ్రీనివాస్ రెడ్డి విజయం సాధించారు కొడంగల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి పై భారీ మెజారిటీతో విజయం సాధించారు జడ్చర్ల నియోజకవర్గం లో బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి అనిరుద్ రెడ్డి విజయం సాధించారు అలంపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ పై బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు విజయం సాధించారు గద్వాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి సరితా తిరుపతయ్య పై విజయం సాధించారు షాద్ నగర్ లో శంకరయ్య బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్య యాదవ్ పై విజయం సాధించారు నారాయణపేట లో ఎస్ రాజేందర్ రెడ్డి రాజేందర్ రెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి చిట్టెం పర్ణికా రెడ్డి విజయం సాధించారు దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి విజయం సాధించారు మక్తల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరి బిఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి పై విజయం సాధించారు మొత్తంగా మహబూబ్నగర్ జిల్లాలో ఉన్న రెండు పార్లమెంటు నియోజకవర్గ లకు గాను నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం లో మొత్తం6 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థు అభ్యర్థులు విజయం సాధించగా ఒక అలంపూర్ లో మాత్రమే బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందారు మహబూబ్నగర్ నియోజకవర్గానికి సంబంధించి గద్వాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి విజయం సాధించగా మిగతా చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు విజయబావుటా ఎగరవేశారు గత ఎన్నికలలో మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా మొత్తంలో ఒక్క కొల్లాపూర్ నియోజక వర్గంలో మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలవగా ప్రస్తుతం జరిగిన ఎన్నికలలో జిల్లాలో అధికార పార్టీకి గట్టి షాకిచ్చి 12 మంది కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రజలు మద్దతునిచ్చారు కేవలం ఇద్దరు బిఆర్ఎస్ అభ్యర్థులను మాత్రమే ప్రజలు ఆదరించారు విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలు జిల్లా వ్యాప్తంగా బాణాసంచ పేల్చి స్వీటు పంచుకుని విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు.






పోటో రైటప్ ఉమ్మడి పాలమూరు జిల్లా లో విజయం సాధించిన బిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు.

# రాజన్న ఆశీస్సుల తో ప్రజల ఆదరణతో ఎమ్మెల్యేగా విజయం...!

**- 71451 ఓట్లు సాధించిన ఆది శ్రీనివాస్.**
**-14581 మెజార్టీతో గెలుపు కైవసం.**
**-కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు.**
**-వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ సంబరాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.**
**-నంది కమాన్ నుండి రాజన్న ఆలయం వరకు కార్యకర్తల విజయోత్సవ ర్యాలీ.**
**-అంబరాన్ని అంటిన సంబరాలు.**
**-నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆది శ్రీనివాస్.**
**-ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆది శ్రీనివాస్.**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 03 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ 71451 ఓట్లతో ఘన విజయం సాధించారు. ఆదివారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో నిర్వహించగా, ఆది శ్రీనివాస్ 14581 అత్యధిక మెజారిటితో గెలుపొందారు. ఈ లెక్కింపులో బిఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు 56870, బిజేపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావుకు 29730 ఓట్లు సాధించారు. అనంతరం ఆది శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడారు. నీళ్ళు, నిధులు, నియామకాల పేరుతూ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగునా ప్రజలను మోసం చేసిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని గుర్తుచేశారు. లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని నీరుద్యోగులను మోసం




చేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరిట కోట్లాది రూపాయలు దండుకుందని, ఇంటింటికీ త్రాగు నీరు అందిస్తామని చెప్పి, ఎందుకు పనికి రాకుండా చేశారని గుర్తుచేశారు. వ్యవసాయానికి సాగు నీరందిస్తామని అందించలేదని అన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క డబులు బెడ్ రూం ఇవ్వలేదని, దళిత బందు అండలేదని, బీసీ బందు పేరిట ఓట్లు దండుకునే ప్రయత్నం చేసిందన్నారు. బీఆర్ఎస్ లో ఒక కేసీఆర్ కుటుంబమే బాగు పడిందని, బడుగు, బలహీన వర్గాల ప్రజలు మాత్రం అభివృద్ధి చెందలేదని అన్నారు. వేములవాడ అభివృద్ధి జరగలేదని, రాజన్న ఆలయానికి ఏటా వంద కోట్లు ఇస్తామని చెప్పి, అభివృద్దిని ముందుకు సాగించలేదని తెలిపారు. ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర వ్యతిరేఖతతొ ఉన్నారని, అందుకే మార్పు కోరుకున్నారని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజక అభివృద్ధికి సాయశక్తులా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేపట్టారు.




# బాన్సువాడ ఎమ్మెల్యే గా పోచారం శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు



**మద్నూర్ / డిసెంబర్ 03(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
బాన్సువాడ ఎన్నికల ఫలితాలలో బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డి పై పోచారం శ్రీనివాస్ రెడ్డి 23,582 ఓట్ల మెజారిటీ బాన్సువాడ బాద్షా గా ఎన్నికవడం జరిగింది. పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసినటువంటి అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు లకు ఓటర్లు కారు గుర్తుకు ఓటు వేసి గెల్పించడం జరిగింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో స్పీకర్గా చేసినవారు ఎన్నికల్లో పరాజయాలు కావడం జరిగింది. కానీ పోచారం శ్రీనివాస్ రెడ్డి విజయం సాధించి నూతన చరిత్రను నెలకొల్పారు. బాన్సువాడ నియోజక వర్గంలో బి. ఆర్. ఎస్. పార్టీ కార్యకర్తలు బాణాసంచాలు, టపాకాయలు, రంగుళ్లు చల్లి విజయనందోత్సవం నిర్వహించడం జరిగింది. నియోజక వర్గం వర్గాల ప్రజలకు పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.

## పొన్నం గెలుపు ఊహించినదే..

### మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 3(అక్షరం న్యూస్):**
హుస్నాబాద్ లో పొన్నం ప్రభాకర్ గెలుపు ఊహించినదే అని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ స్పష్టం చేశారు. హుస్నాబాద్ నియోజవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన పొన్నం ప్రభాకర్ ను ఆదివారం కలిసి శాలువాతో సన్మానించి,పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో మార్పు కోసం ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీని ఓడించి, కాంగ్రెస్ కు పట్టం కట్టారని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని స్పష్టం చేశారు. పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో మాడుగుల గోపి, ఒద్దుల సంపత్, చిట్కూరి అనిల్, పోగుల శ్రీకాంత్, నరేందర్, తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ కార్యకర్తల కష్టం వృధా కాలేదు..**
హుస్నాబాద్ లో పొన్నం ప్రభాకర్ గెలుపు ఊహించినదే అని, కాంగ్రెస్ కార్యకర్తల కష్టం వృధా కాలేదని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ స్పష్టం చేశారు. హుస్నాబాద్ నియోజవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన పొన్నం ప్రభాకర్ ను ఆదివారం కలిసి శాలువాతో సన్మానించి,పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో మార్పు కోసం ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీని ఓడించి, కాంగ్రెస్ కు పట్టం కట్టారని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని స్పష్టం చేశారు. పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో మాడుగుల గోపి, ఒద్దుల సంపత్, చిట్కూరి అనిల్, పోగుల శ్రీకాంత్, నరేందర్, తదితరులు ఉన్నారు.

## జిల్లా స్థాయి భగవద్గీత పోటీలలో ప్రతిభ కనబర్చిన చిన్నారులు కాత్యాయిని, జాహ్నవి

వికారాబాద్, డిసెంబర్ 03.అక్షరం న్యూస్ : జిల్లా కేంద్రంలోని సంకల్ప్ విద్యాపీఠం పాఠశాలలో ఆదివారం విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్త పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బంట్వారం మండల కేంద్రానికి చెందిన చిన్నారి వసువుల కాత్యాయని ప్రాథమిక స్థాయిలో మొదటి బహుమతి సాధించగా, పూర్వ ప్రాథమిక స్థాయిలో చిన్నారి జాహ్నవి ప్రథమ బహుమతి సాదించారు. కళాశాల సాయిలో తాండూరు చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థి మహేందర్ ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ, జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ బహుమతి సాధించిన వారు. ఉత్తీర్ణత పొందిన వారు ఈ నెలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి భగవద్గీత కంఠస్త పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు చిన్న వయస్సు నుంచే భవద్గీత శ్లోకాలను కంఠస్తం చేయించడంతో పాటు జీవన విధానంలో అనుసరించేలా చేసి వారిని సన్మార్గంలో పయనించేలా చూడాలని సూచించారు. భక్తి భావం కలిగి ఉంటే ఉన్నత లక్ష్యాలను సైతం చేరుకుంటారని. అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలతారెడ్డి, గౌరవ అధ్యక్షులు బందియ్య, జిల్లా నాయకులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థుకు పోలైన ఓట్లు



**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 3 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ప్ర ధాన పార్టీలైన సీపీఐ, బీఆర్ఎస్, జనసేన, బీఎస్పీతో పాటు స్వతంత్ర అభ్యర్థులు మొత్తం 31 మంది బరిలో నిలిచారు. 30న పోలింగ్ జరిగింది. కొత్తగూడెం నియోజకవర్గంలో మొత్తం 243846 మంది ఓటర్లు ఉండగా 186347 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదివారం పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు జరిగింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ఘన విజయం సాధించారు. కూనంనేని సాంబశివరావుకు 80336 ఓట్లు పోలయ్యాయి. ఆలిండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి , మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావుకు 53789 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు 37555ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి యెర్రా కామేష్‌కు 1879, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి కొప్పుల జీవన్‌కు 261ఓట్లు, ఆలియన్స్ ఆఫ్ డెమోక్రటికీ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థి తల్లాడ వెంకటేశ్వర్లుకు 1,710ఓట్లు పోలయ్యాయి. యువతరం పార్టీ అభ్యర్థి పాతూరి ప్రవీణ్‌కుమార్‌కు 322 ఓట్లు పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి ముక్కు వెంకటనర్సిరెడ్డికి 102ఓట్లు, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి కొడగాని శ్రీనివాసరావుకు 414ఓట్లు, గొండ్వానా దండకారణ్య పార్టీ అభ్యర్థి సనప కోటేశ్వరరావ్కుక 261ఓట్లు, జనసేన పార్టీ అభ్యర్థి లక్కినేని సురేందర్‌కు 1945 ఓట్లు వచ్చాయి. స్వతంత్రం అభ్యర్థులు అవుటుపల్లి రామలింగేశ్వరావు 232, ఆజం షేక్ 652, ఇమంది ఉదయ్‌కుమార్ 886, కటుక్వోజల నాగేశ్వరరావు 455, కొయ్యాల సరితకు 593, గుమలాపురం సత్యనారాయణకు 309, ఉండేటి చెన్నయ్యకు 437, తాండ్ర వెకటేశ్వర్లుకు 836, తుమ్మలపల్లి రాంబాబుకు 766, దండపనేని శేషగిరిరావుకు 130, నర్సయ్య శ్రావణబోయినకు 163, బర్ల వెకంట్రావుకు 228, బుచ్చయ్య కొమరంకు 202, మాలోతు శ్రీనివాస్‌కు 484, రణమరెడ్డి సూరెడ్డికి సున్నా, బానోతు రమేష్‌కు 410, లెనిన్ కల్తి 482ఓట్లు, వేణుగోపాల్‌రెడ్డి గుజ్జులకు 309ఓట్లు, శ్రీనివాసరెడ్డి మారంకు 230 ఓట్లు, నోటాకు 1427 ఓట్లు పోలయ్యాయి.

# ప్రశాంతంగా సాగిన కౌంటింగ్..

**- ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద భారీ బందోబస్తు**

**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 3 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల నేపథ్యంలో ఆదివారం పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. ఎ క్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రతను కల్పించారు. ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. లెక్కింపు కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతించలేదు. ఎన్నికల సంఘం జారీ చేసిన పాస్ కలిగిన వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించారు. ఓట్ల లెక్కింపు పరిశీలకులు కొత్తగూడెం కమల్ కిషోర్, ఇల్లెందు హరి కిషోర్, అశ్వారావుపేట పినేశ కుమార్, భద్రాచలం గణ?ష్, పినపాక కంటి శఖర సింగలు ఆయా నియోజకవర్గాల కౌంటింగ్‌ను పర్యవేక్షించారు. వీరితో పాటు రిటర్నింగ్ ప్రతీక్ జైన్, రాంబాబు, శిరీష, మంగీలాల్‌లు పరిశీలించారు. ఓట్లు- లెక్కింపుకు 14 టేబుల్స్ ఏర్పాటు- చేయగా, పినపాక 18 రౌండ్లు, ఇల్లెందు 18 రౌండ్లు, కొత్తగూడెం 19, అశ్వారావుపేట 14, భద్రాచలంకు 13 రౌండ్లలో లెక్కింపు ప్రక్రియ జరిగింది. రౌండ్ల తదుపరి ఎన్నికల సంఘం పోర్టల్‌లో టేబుల్ వారీగా ఫలితాలను అప్‌లోడ్ చేశారు. ప్రతి రౌండ్ ఫలితాలను అభ్యర్థులు, ఏజెంట్లకు ఎన్నికల అధికారులు తెలియజేశారు. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో? పోటీలో ఉన్న అభ్యర్థులు కొంత టెన్షన్‌కు గురయ్యారు. కౌంటింగ్ కేంద్రం బయట పార్టీల నాయకులు, కార్యకర్తల కోలాహాలం నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కౌంటింగ్ కేంద్రం వద్ద బ ందోబస్తును పర్యవేక్షించారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలంటూ తగు సూచనలు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

## మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ



**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 3 (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ పార్టీ విజయంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలుతున్నారు. 15 సంవత్సరాల తర్వాత సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి కాంగ్రెస్ జెండా ఎగరడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల్లో ఆనందానికి అవదులు లేకుండా పోయింది. సత్తుపల్లి నియోజకవర్గ చరిత్రలో మొట్టమొదటి మహిళా శాసన సభ సభ్యురాలుగా కాంగ్రెస్ పార్టీ నుండి భారీ మెజార్టీతో మట్టా రాగమయి విజయ సాధించడంతో పెనుబల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వియ్యం బంజర్ రింగ్ సెంటర్లో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఆస్వాదించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, నియోజకవర్గంలో ఘన విజయం సాధించడంతో పెనుబల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో విజయోత్సవ ర్యాలీలో నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, చీకటి రామారావు, బొర్రా కోటేశ్వరావు, భుక్కా కృష్ణవేణి, వంగా విజయ కుమారి, వంగా దామోదర్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, అలుగోజు చిన్న స్వామి,వంగ ఝూన్సీ నిరంజన్ గౌడ్, దొంతు మాధవరావు, బాషా, పంతంగి వెంకటేశ్వరావు, అబ్బాస్, మల్లెల రాజా, పొట్రూ వెంకటేశ్వరరావు, బానోతు కృష్ణ, పోతురాజు కిషోర్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# గెలుపు ధృవీకరణ పత్రాలు అందుకున్న అభ్యర్థులు





**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 3 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ఆదివారం ఫలితాలు వెల్లడయ్యాయి. కొత్తగూడెం నుంచి సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, ఇల్లెందు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య, పినపాక నుంచి కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట నుంచి కాంగ్రెస్ అభ్యర్థి జారె ఆదినారాయణ, భద్రాచలం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు విజయం సాధించారు. వీరికి ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు గెలుపు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కూనం నేని సాంబశివరావుకు కొత్తగూడెం రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శిరీష, కోరం కనకయ్యకు ఇల్లెందు రిటర్నింగ్ అధికారి జే. కాశయ్య, పాయం వెంకటేశ్వర్లుకు పినపాక రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, జారె ఆదినారాయణకు అశ్వారావుపేట రిటర్నింగ్ అధికరి, అదనపు కలెక్టర్ పర్సా వెంకటేశ్వర్లు, డాక్టర్ తెల్లం వెంకట్రావుకు భద్రాచలం రిటర్నింగ్ అధికారి , ఆర్డీవో మంగీలాల్‌లు ధృవీకరణ పత్రాలను అందజేశారు.






# ఎన్నికల ప్రశాంతంగా ముగియడం పట్ల కలెక్టర్ ప్రియాంక హర్షం

**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 3 (అక్షరం న్యూస్)**
ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 9వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి నవంబర్ 30వ తేదీన జరిగిన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన జరిగిన కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె అభినందనలు తెలియజేశారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఎన్నికల నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అనధికారులకు, జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇల్లందులో కోరం కనకయ్య విజయం

**57,300 ఓట్ల మెజార్టీ సాధించిన కోరం**
**మొదటి రౌండ్ నుండే ఆధిక్యత**
**పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ అధిక్యం**
**ఎక్కడ సత్తా చాటనీ బిఅర్ఎస్**




**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 3 (అక్షరం న్యూస్)**
ఈనెల 30 న ఇల్లందు నియోజక వర్గంలో జరిగిన శాసన సభ ఎన్నికల కౌంటింగ్ పాల్వంచ లోని అనుబొస్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. ఈ ఫలితాలలో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య 57,300 ఓట్ల అధిక్యత తో విజయం సాధించారు. కోరం కనకయ్యకు 1, 06734, ఓట్లు నమోదు కాగా సమీప బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ కు 51016 ఓట్లు నమోదు అయ్యాయి. నియోజకవర్గంలో 2,19,000 569 ఓట్ల గాను, 1,76,840 మంది



ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులు పోలైన ఓట్లను 18 రౌండ్ల లో కౌంటింగ్ నిర్వహించారు. కౌంటింగ్ లో మొదటి రౌండు నుండి కాంగ్రెస్ తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది. అధికార పార్టీ అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ ఏ రౌండ్ లోను ఏ మండలంలో తన ఆధిపత్యాన్ని నిలుపుకో లేకపోయింది. పోస్టల్ బ్యాలెట్ లో సైతం కాంగ్రెస్ అత్యధికంగా ఓట్లు పొందింది. 2 075 పోస్టల్ ఓట్లలో కాంగ్రెస్ 1582, టిఆర్ఎస్ 402 ఓట్లు వచ్చాయి. మొదటి రౌండ్లో కాంగ్రెస్ కు 5720, టిఆర్ఎస్ కు 3190, రెండవ రౌండ్లో కాంగి 6251, టిఆర్ఎస్ 2217, మూడో రౌండ్లో కాంగి 6075, టిఆర్ఎస్ 3017, నాలుగో రౌండ్లో కాంగ్రెస్ 5706,బి అర్ ఎస్,1686, ఐదో రౌండ్లో కాంగ్రెస్ 5831,బి అర్ ఎస్2103,అరో రౌండ్ లో కాంగి6165, బి అర్ ఎస్,2174, ఏడో రౌండ్లో కాంగ్రెస్ 6510,బి అర్ ఎస్2547, ఎనిమిదో రౌండ్లో కాంగ్రెస్ 4947, బి అర్ ఎస్,2735, తొమ్మిదో రౌండ్ లో6029, బి అర్ ఎస్3429, పదో రౌండ్ లో కాంగ్రెస్7732,బి అర్ ఎస్2169,పదకొండు రౌండ్లో కాంగ్రెస్ 5959,బి అర్ ఎస్4399,పన్నెండు రౌండ్ లో కాంగ్రెస్4467, బి అర్ ఎస్ 4465,పదమూడో రౌండ్ లో కాంగ్రెస్6768, బి అర్ ఎస్4162,పద్నాలుగు రౌండ్ లో కాంగ్రెస్7537,బి అర్ ఎస్2744, పదిహేను రౌండ్ లో5798, బి అర్ ఎస్2645, పదహారో రౌండ్ లో కాంగ్రెస్,7132, బి అర్ ఎస్374,పదిహేడు రౌండ్లో కాంగ్రెస్6771, బి అర్ ఎస్3679,పద్దెనిమిది రౌండ్ లో కాంగ్రెస్ 1369,బి అర్ ఎస్786 ఓట్లు సాధించాయి. ఏ ఒక్క రౌండ్ లో అధికార బీఆర్ఎస్ తన ఆధిపత్యాన్ని లేదా మెజార్టీని సాధించలేక పోయింది. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో పోలైన ఓట్ల లెక్కింపులో పూర్తిగా వెనకబడిపోయినట్లుగా కనిపించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ఎంపీ రవిచంద్ర వచ్చి ప్రచారం చేసినప్పటికీ ఏ ప్రాంతంలోనూ అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. కౌంటింగ్ పూర్తయ్యాక ఎన్నికల అధికారులు కోరం కనుకయ్యకు ఎన్నిక పత్రాన్ని అందజేశారు.

# మధిరలో భట్టి విక్రమార్క విజయం

**35 వేల మెజార్టీతో నాలుగో సారి విజయం**



**ఖమ్మం, డిసెంబర్ 3 (అక్షరం న్యూస్)**
మధిర అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజుపై 35,452 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 1,94,614 ఓట్లు నమోదయ్యాయి. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్లు 1,805 నమోదయ్యాయి. ఈ రెండిటిని కలిపి మొత్తం 1,96,419 నమోదయ్యాయి. వీటిలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క కు 1,07817 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్లు 1,153 వచ్చాయి. బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజుకి 73,038 ఓట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 480 వచ్చాయి. దీంతో భట్టి విక్రమార్క భారీ మెజార్టీతో విజయం సాధించారు. మధిర అసెంబ్లీ ఎన్నికలు 19 రౌండ్లో లెక్కించారు. ప్రతి రౌండ్లో మల్లు భట్టి విక్రమార్క భారీ స్థాయిలో మెజారిటీ ఓట్లు లభించాయి. నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో మల్లు భట్టి విక్రమార్క కు భారీ మెజార్టీ రావడం విశేషం. మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం నుండి నాలుగు సార్లు విజయం సాధించారు. తొలిసారిగా మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం నుండి 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి 1400 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి మల్లు భట్టి విక్రమార్క 12 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2018లో మూడోసారి పోటీ చేసిన మల్లు భట్టి విక్రమార్క 3500 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నాలుగోసారి పోటీ చేసిన ఈ ఎన్నికల్లో మల్లు భట్టి విక్రమార్క 35 వేల ఓట్లతో ఘనవిజయం సాధించారు. ఒకే అభ్యర్థిపై వరసగా నాలుగు సార్లు ఘనవిజయం సాధించిన ఘనత మల్లు భట్టి విక్రమార్కకే దక్కింది.






## ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను : ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మరోసారి కారు జోరు కనిపించింది. గత నెల 30వ తేదీన జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ 4వసారి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆయన గెలుపుతో నియోజకవర్గంలో సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా లార్డ్స్ కళాశాల వద్ద జరిగిన కౌంటింగ్ హాల్‌కు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఫలితాలు వెల్లడికాగానే భారీ ర్యాలీగా సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు తాను రుణపడి ఉంటానన్నారు. వారికి సేవలు అందిస్తు వారి నుంచి పొందిన ప్రేమాభిమానాలకు తాను ఎప్పుడు దాసోహమన్నారు. గత 15 సంవత్సరాలుగా తాను చేసిన సేవల ఫలితమే ఓటర్ల తీర్పు అని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రాబోయే ఐదు సంవత్సరాలలో కూడా గతంలో కంటే ఎక్కువ సమయం తాను ప్రజలకు కేటాయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని వాటిని పరిష్కరిస్తామన్నారు. తనను గెలిపించిన ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపు కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషాలకు ధన్యవాదాలు తెలిపారు.

## పరకాల నియోజకవర్గం కుటుంబానికి నా హృదయపూర్వక ధన్యవాదములు..ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి



హనుమకొండ జిల్లా/ పరకాల నియోజకవర్గం/ అక్షరం న్యూస్: పరకాల నియోజకవర్గ నెరవేరింది. చెడుపై మంచి విజయం సాధించింది పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇది నా గెలుపు కాదు పరకాల నియోజకవర్గ ప్రజల యొక్క గెలుపు నా గెలుపు కోసము కష్టపడి కష్టపడిన ప్రతి ఒక్క నాయకుని గెలుపు. నా గెలుపు కొరకై కష్టపడి సహకరించిన నాయకులకు కార్యకర్తలను ప్రజానీకం నన్ను ఇంతగా ఆదరించి అభిమానించి నన్ను గుండెలో పెట్టుకొని కాపాడుకొని నన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరుధన్యవాదాలు. నియోజకవర్గ అభివృద్ధికై ప్రజల శ్రేయస్సు కై గత పాలకుల కన్నా మరింత మెరుగ్గా అభివృద్ధి చేసి చూపిద్దాం.గడచిన పదేళ్లుగా అడుగడుగునా అణచివేతలు, దాడులు, కేసులకు వెరవకుండా కాంగ్రెస్ చేసిన పోరాటంలో మీరంతా ప్రజల పక్షాన నిటారుగా, నికార్సుగా నిలబడ్డారు.మీ కష్టం, మీ శ్రమ వృథా కాలేదు.తెలంగాణలో ప్రజాస్వామ్య పునరుద్ధరణలో మీ అందరి పాత్ర మరువలేనిది.

## ప్రజా నాయకుడికే పట్టం కట్టారు. కోకాపేట్‌లో బీఆర్ఎస్ నాయకులు విజయోత్సవ ర్యాలీ...



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 03/ అక్షరం న్యూస్ : ప్రజల్లో ఉండే నాయకుడికే రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మరోసారి ప్రజలు పట్టంకట్టారని నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ శివారెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ 4వ సారి విజయం సాధించిన సందర్భంగా కోకాపేట్‌లో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టుకోని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, హరిశంకర్, విశ్వనాథ్, రాముయాదవ్, రాముగౌడ్, సునీల్, సాంబా, కార్తీక్, కాటికే రమేష్, హరీష్, శ్రీకాంత్, నవీన్, సుధాకర్, శివ, శ్రీనివాస్, నర్సింహ్మా, బీజయ్ దూబే, చింటూ, శ్రీపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెండేయనగర్‌లో బీఆర్ఎస్ నాయకుల సంబరాలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 03/ అక్షరం న్యూస్ : ప్రజల్లో ఉండే నాయకుడు ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను ప్రజలు మరోసారి గెలుపించుకోవడం సంతోషదాయకమని బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ 4వసారి విజయం సాధించిన సందర్భంగా మార్కండేయనగర్ కాలనీలో నాయకులు మిఠాయిలు తినిపించుకుంటూ టపాసులు కాలుస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కలనీ వాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాంగ్రెస్ పాగా












- ఐదు లో నాలుగింట మెజార్టీ గెలుపు
- కాంగ్రెస్‌కు రాష్ట్రంలో బోణి గెలుపు ఇచ్చిన అశ్వారావుపేట
- అశ్వారావుపేట, పినపాక , ఇల్లందులో కాంగ్రెస్ గెలుపు ,కొత్తగూడెం లో సీపీఐ ,భద్రాచలంలో బీఆర్ఎస్
- ఎప్పటిలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ కు ఒక్కటే స్థానం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.03/అక్షరం టౌన్ న్యూస్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కీలక ఘట్టమైన కౌంటింగ్ ప్రక్రియ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఐదు నియోజకవర్గాల కౌంటింగ్ ఆదివారం ఉదయం 8 గంటలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య పాల్వంచ పట్టణంలో లోని అనుబోస్ కళాశాలలో ప్రారంభం అయ్యింది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కౌంటింగ్ ప్రారంభం అయినప్పటి నుంచి కాంగ్రెస్ ఆధిక్యంలో దూసుకుపోయింది. ఈవీఎం ఓట్ల కౌంటింగ్ లో కూడా హస్తం పార్టీనే ముందంజలో ఉంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ భారీ మెజార్టీ తో తొమ్మిది స్థానాల్లో గెలుపు భాహుటా ఎగురవేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాలుగు స్థానాల్లో కాంగ్రెస్ ఒక స్థానంలో కాంగ్రెస్ బలపర్చిన సీపీఐ పోటీ చేయగా అధికార పార్టీ బీఆర్ఎస్ ను రెండవ స్థానానికే పరిమితం చేసింది. ఇక్కడ మరో ఆసక్తికర అంశం ఏంటంటే.. కాంగ్రెస్ పార్టీ అశ్వారావుపేట సెగ్మెంట్ నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణ 18,530 ఆదిక్యంతో రాష్ట్రంలో కాంగ్రెస్ కు బోణి విజయాన్ని అందించారు. అనంతరం ఇల్లందు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య సమీప బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ పై గెలుపు సాధించి జిల్లాలో కాంగ్రెస్ గెలుపు పరంపర కొనసాగించారు. పినపాక లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతరావు కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు కు మధ్య జరిగిన పోటీలో రేగా గట్టి పోటీ ఇవ్వక పోవడంతో గెలుపు పాయం కు వరించింది. భద్రాచలం సెగ్మెంట్ లో సిట్టింగ్ ఎమ్మెల్యే పొందేం వీరయ్య గట్టి పోటీ ఇవ్వగా సమీప అభ్యర్థి అయిన బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు పై ఓటమి పాలయ్యారు. ఇక నువ్వా నేనా అనే రీతిలో సాగిన కొత్తగూడెం నియోజకవర్గ పోటీలో కాంగ్రెస్, టిజెఎస్, టిడిపి మిత్ర పక్షాలు బలపర్చిన సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మొదటి నుంచి ఆధిక్యంలో కొనసాగారు. కూనంనేని కు గట్టి పోటీనిద్దామను కున్న బీఆర్ఎస్ అభ్యర్థి వనమా ,ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం ఐదు రౌండ్ల లొనే తోక ముడిచారు. ఒక దశలో సీపీఐ అభ్యర్థి మెజార్టీ ఓట్లతో దూసుకుపోగా ,బీఆర్ ఎస్ , ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీలు రెండవ స్థానం కోసం పోటీ పడ్డారు. 19 రౌండ్లు జరిగిన కౌంటింగ్ లో సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు 26,214 ఓట్లతో గెలుపు బహుటా ఎగురవేయగా ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి జలగం రెండవ స్థానంతో సరిపెట్టుకోగా ,బీఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా మూడవ స్థానంలో నిలిచారు.

### భారీ మెజార్టీ తో గెలుపొందిన భద్రాద్రి జిల్లా అభ్యర్థులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం మినహా అన్ని స్థానాల్లో సిట్టింగ్ లకే చాన్స్ ఇచ్చింది. కానీ మళ్ళీ 2018 లో బీఆర్ ఎస్ కు జిల్లా లో అప్పుడు వచ్చింది ఒకటే ఇప్పుడు ఒక్కటే . కొత్తగూడెం నియోజకవర్గంలో మొత్తం 1,86,343 ఓట్లు పాలయ్యాయి. కాంగ్రెస్,టిజెఎస్ ,టిడిపి మిత్రపక్షాలు బలపరిచీన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు 79,187 రాగ 26,214 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. కాగా 52,973 ఓటతో ఇండియన్ బ్యాక్వర్ట్ పారీ అభ్యర్థి జలగం వెంకట్రావు ద్వితియ బి స్థానంలో నిలువుగా ,బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వనమా 37,427 ఓట్లతో మూడో స్థానం లో నిలిచారు. అశ్వరావు పేట నియోజకవర్గంలో మొత్తం 1,35,497 ఓట్లు పాలయ్యాయి.కాగా అశ్వారావుపేట నియోజవర్గంలో కాంగైస్ అభ్యర్థి జారే ఆదినారాయణ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చ నాగేశ్వరరావు పై 28,458 ఓట్ల మెజాదీటీతో గెలుపొందారు. జారె ఆదినారాయణ 74,420 ఓట్లతో మొదటి స్థానంలో నిలవగా, మెచ్చా నాగేశ్వరరావు 40,953 ఓట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇల్లందు నియోజకవర్గంలో 1,76,840 ఓట్లు పోలయ్యాయి .ఇక్కడ కోరం కనకయ్య ప్రత్యర్థి అయిన హరిప్రియ పై 55,718 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పినపాక నియోజకవర్గంలో 1,58,978 ఓట్లు పాలయ్యాయి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ప్రత్యర్థి అయిన రేగా కాంతారావు పై 34,129 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. భద్రాచలం నియోజకవర్గంలో 1,17,447 ఓట్లు పాలయ్యాయి. భద్రాచలం నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొదేం వీరయ్య పై 6319 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

### నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అనధికారులకు, జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు జిల్లా కలెక్టర్ ప్రియాంక

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. అక్టోబర్ 9వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి నవంబర్ 30వ తేదీన జరిగిన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన జరిగిన కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ, సహకారాలు భాగస్వామ్యం మరువలేనిదని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతమైన మన జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులకు, అనధికారులకు, జిల్లా ప్రజలకు, పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# హుస్నాబాద్ కా నయా "బాద్ షా" పొన్నం..

- హుస్నాబాద్ గడపై ఎగిరిన కాంగ్రెస్ జెండా
- భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్
- సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

కరీంనగర్/చిగురుమామిడి/డిసెంబర్03 (అక్షరం న్యూస్)

హుస్నాబాద్ నియోజవర్గంలో రాజకీయ వేడి చల్లారింది. హుస్నాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించిన పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ కా నయా "బాద్ షా" పేరు తెచ్చుకున్నారు. ఆదివారం ఉదయం నుండి అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభించగా ప్రతి రౌండ్లో హుస్నాబాద్ నియోజవర్గం ఉత్కంఠను రేపింది. తన ప్రత్యర్థి అయిన బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి ఒడితల సతీష్ కుమార్ పై 19664 మెజారిటీతో విజయాన్ని కైవసం చేసుకున్నారు. హుస్నాబాద్ గడ్డపై గత రెండు పర్యాయాలు గెలిచి



మూడోసారి హైట్రిక్ సాధించే దిశగా సతీష్ కుమార్

తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ చివరకు ఓటమిని చవిచూశాడు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే 6 గ్యారంటీలను ప్రజలకు వివరించడంలో పొన్నం ప్రభాకర్ అనదైన రీతిలో కార్యకర్తలను కలుపుకొని విస్తృత ప్రచారం కొనసాగించి చివరికి విజయాన్ని కైవసం చేసుకున్నారు. తన విజయానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజానీకానికి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. చిగురుమామిడి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి సీట్లు పంపిణీ చేసుకున్నారు. చిగురుమామిడి మండలం ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో అభివృద్ధి లో మరింత అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మధిర శాసనసభ్యుడిగా విజయం సాధించిన మల్లు భట్టి విక్రమార్క...

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 ( అక్షరంన్యూస్)

మధిర నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన మల్లు భట్టి విక్రమార్క కి సర్టిఫికెట్ అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్.



# రాజ్ ఠాకూర్ గెలుపు పట్ల ఎన్టిపిసిలో సంబరాలు



జ్యోతి నగర్ నవంబర్3 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

.. రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నుండి రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఎమ్మెల్యేగా గెలుపొందడం పట్ల ఎన్టిపిసి లో ఆదివారం నాయకులు కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఎన్టిపిసి పేర్మినెంట్ టౌన్షిప్ కాలనీలో ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘం జాతీయ నాయకుడు బాబర్ సలీం పాషా ఆధ్వర్యంలో కాసర్ల వెంకటస్వామి బండారు కనకయ్య కందుల స్వామి ముక్త శ్రీనివాస్, ఆరేపల్లి రాజేశ్వర్ వేముల కృష్ణయ్య, రాజ నరసయ్య బొద్దుల శ్రీనివాస్ నేరెళ్ల రమేష్ కట్ట రమేష్ తదితరులు పాల్గొని బాలసంచారాలు పిలుస్తూ స్వీట్లు పంపిణీ చేశారు, అదేవిధంగా మేడిపల్లి సెంటర్లో పలు డివిజన్లోకి చెందిన కాంగ్రెస్ నాయకులు భరత్ గౌడ్ మడిపల్లి మల్లేష్ సాగి శంకర్రావు, తో పాటు మెరుగు లింగమూర్తి కృష్ణారెడ్డి నరసింహారెడ్డి ఆంజనేయులు దినేష్ తదితరులు పాల్గొని స్వీట్లు పంచుకుంటూ సంబరాలు నిర్వహించారు

# స్టేషన్ ఘనాపూర్ మాస్టర్‌గా కడియం

**స్వల్ప మెజార్టీతో కడియం గెలుపు**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) డిసెంబర్ 3:

స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం లోబీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి విజయంసాధించారు. జిల్లాలోని ఎస్సీ రిజర్వ్ స్థానం అయినస్టేషన్ ఘన్పూర్ బీఆర్ఎస్ నుంచి పోటీ చేసినమాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిఅతి కొద్ది మెజార్టీతో గెలుపొందారు. 21 రౌండ్లకౌంటింగ్లో కడియంకు 1,01,239 ఓట్లు పోల్ కాగా, సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి సింగపురంఇందిరకు 93,209 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్లో కడియంకు 457 ఓట్లు రాగా, ఇందిరకు708 ఓట్లు వచ్చాయి. మొత్తంగా శ్రీహరికి1,01,696, కాంగ్రెస్ అభ్యర్థి ఇందిరాకు 93,917ఓట్లు వచ్చాయి. దీంతో 7,779 ఓట్ల స్వల్పమెజార్టీతో కడియం విజయం సాధించారు. మూడోస్థానంలో బీజేపీ అభ్యర్థి, మాజీ మంత్రిగుండెవిజయరామారావు ఉండగా ఆయనకు 4,984ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఈసందర్భంగా కడియం శ్రీహరి కౌంటింగ్ కేంద్రంవద్ద విలేకరులతో మాట్లాడుతూ స్టేషన్ ఘన్ పూర్ ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగాగెలిపించినందుకు రుణపడి ఉంటానన్నారు. నియోజవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తారని అని తెలిపారు

# విజ్జల గెలుపుతో ఓదెల మండలంలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 03(అక్షరం న్యూస్ ) గత రెండు నెలలుగా కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేసి 30 తారీకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట జయ రమణారావు గెలవడంతోటి ఓదెల మండలంలోని 10 355 మెజార్టీ ఇచ్చారని పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో 22 గ్రామాలలో పెద్ద ఎత్తున డీజే లు పెట్టి బాణా సంచార పేర్చి సంబరాలు నిర్వహించుకున్నారు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ న్యాయానికి అన్యాయానికి జరిగిన ఎన్నికల్లో చివరికి న్యాయమే గెలిచిందని టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఎన్ని డబ్బులు పంచిపెట్టిన ప్రజలత కాంగ్రెస్ వైపే ఉన్నారని అన్నారు

# నియోజకవర్గ ప్రజలకుసీపీఎం అభ్యర్థి కారం పుల్లయ్య ధన్యవాదములు...



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /డిసెంబర్ 3 /అక్షరం న్యూస్: గత నెల 30వ తేదీన జరిగిన శాసనసభ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసిన కారం పుల్లయ్య అను నాకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలందరకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తానని హామీ ఇస్తున్నాను. ఈ ఎన్నికలో గెలిచిన శ్రీ తెల్లం వెంకట్రావుకు అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల్లో డబ్బు ప్రభావం తో టిఆర్ఎస్ గెలిచిందని విమర్శించారు. పనిచేసే వారికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. రానున్న కాలంలో గెలిచిన ప్రజాప్రతి చిత్తశద్దితో పోరాడి నిధులు సాధించాలని కోరారు. సాధించకపోయినట్లయితే ప్రజల తరఫున పోరాటం చేస్తామని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం అనేక విధాలుగా వివక్షకు, అన్యాయానికి, అభివృద్ధికి దూరమైందని అన్నారు.రానున్న ప్రభుత్వమైన భద్రాచలం నియోజకవర్గంపై చిత్తశుద్ధితో నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ప్రజలు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వాలపై జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని అన్నారు.వ్యామోహాలకులోను కాకుండా అభివృద్ధిసంక్షేమం కోసం ఆలోచించాలని అన్నారు.




# అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సత్తుపల్లి ఎమ్మెల్యేగా మట్టా రాగమయి ..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన మట్టా రాగమయి కి సర్టిఫికెట్ అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, సత్తుపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు సతేంద్ర సింగ్



# పాలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి...

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)

పాలేరు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి సర్టిఫికెట్ ను పొంగులేటి ప్రసాద రెడ్డికి అందజేస్తున్న రిటర్నింగ్ అధికారిణి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, కౌంటింగ్ అబ్జర్వర్ సుష్మ లు




# ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు గెలుపు..

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన తుమ్మల నాగేశ్వరరావుకి సర్టిఫికెట్ అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి



# ప్రజా నాయకుడికే పట్టం కట్టారు

**కోకాపేట్‌లో బీఆర్ఎస్ నాయకులు విజయోత్సవ ర్యాలీ**

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 03 / అక్షరం న్యూస్ :

ప్రజల్లో ఉండే నాయకుడికే రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మరోసారి ప్రజలు పట్టంకట్టారని నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ శివారెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ 4వ సారి విజయం సాధించిన సందర్భంగా కోకాపేట్‌లో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టుకోని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, హరిశంకర్, విశ్వనాథ్, రాముయాదవ్, రాముగౌడ్, సునీల్, సాంబా, కార్తీక్, కాటికే రమేష్, హరీష్, శ్రీకాంత్, నవీన్, సుధాకర్, శివ, శ్రీనివాస్, నర్సింహ్మా, బీజయ్ దూబే, చింటూ, శ్రీపాల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వట్టినాగులపల్లిలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల సంబరాలు...



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 03/ అక్షరం న్యూస్ :రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ గెలుపును ఆపే శక్తి ఏ పార్టీకి లేదని ఈ అసెంబ్లీ ఎన్నికలో ప్రజలు ఇచ్చిన తీర్పు మరోసారి నిరూపించాయని వట్టినాగులపల్లి బీఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ విష్ణువర్ధన్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లిలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగో సారి విజయం సాధించడంతో ఆదివారం సాయంత్రం సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి, మిఠాయిలు తినిపించుకుంటూ ఒకరికొక్కరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలంతా నృత్యాలు చేస్తూ ప్రకాష్ గౌడ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, ఉపాధ్యక్షులు బక్కని సాయి, మాజీ ఎంపీటీసీ డి.వెంకటేష్, డి.మహేందర్, విక్రమ్, మహేందర్, పి.బెంజ్‌మెన్, దాసరి రాజు, దాసరి విఠల్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదములు



వరంగల్ జిల్లా/ వర్ధన్నపేట నియోజకవర్గం / అక్షర న్యూస్ :తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమించిన, సహకరించిన నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ. వర్ధన్నపేట ప్రజానీకం నన్ను ఇంతగా ఆదరించి అభిమానించి నన్ను గుండెల్లో పెట్టుకొని గెలిపించిన ప్రజానీకానికి అండగా ఉంటాను.గడచిన పదేళ్లుగా అడుగడుగునా అణచివేతలు, దాడులు, కేసులకు వెరవకుండా కాంగ్రెస్ చేసిన పోరాటంలో మీరంతా ప్రజల పక్షాన నిటారుగా, నికార్సుగా నిలబడ్డారు.మీ కష్టం, మీ శ్రమ వృథా కాలేదు

తెలంగాణలో ప్రజాస్వామ్య పునరుద్ధరణలో మీ అందరి పాత్ర మరువలేనిది.ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలిపాడు.

# అస్తమయమైన ఉమ్మడి వరంగల్ జిల్లా




వరంగల్ జిల్లా/ ఏనుమాముల మార్కెట్ / అక్షరం న్యూస్ :ఉమ్మడి వరంగల్ జిల్లా లోని 12 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 10 స్థానాల్లో కాంగ్రెస్ 02 స్థానాల్లో %దీ=ా% అభ్యర్థులు గెలుపొందారు.భూపాలపల్లి లో కాంగ్రెస్ గండ్ర సత్యనారాయణ రావు, పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ రేవూరి ప్రకాష్ రెడ్డి, ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క ఘన విజయం,నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ దొంతి మాధవరెడ్డి, డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ రాంచంధర్ నాయక్. మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ మురళీ నాయక్, పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ యశస్విని రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ కే ఆర్.నాగరాజు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ కొండా సురేఖ,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బిఆరెస్ అభ్యర్థి కడియం శ్రీహరి, జనగాం నియోజకవర్గం బిఆరెస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఉమ్మడి వరంగల్ జిల్లాలో 10 నియోజకవర్గల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఈ విధమైన మార్పుకు ప్రజలు మొగ్గు చూపి కాంగ్రెస్ పార్టీని ఘన విజయనికి ప్రజలు పెద్దదపీఠం వేశారు.

# వైరా ఎమ్మెల్యేగా మాలోతు రాందాస్ నాయక్ గెలుపు..



ఖమ్మం /వైరా డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన రాందాస్ మాలోతు కి సర్టిఫికెట్ అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్.

# కోరుకంటి చందర్ ఓటమికి 'కోటి' కారణాలు..

- రామగుండంలో కోరుకంటి చందర్ ఓటమిపై అధిష్టానం ఆరా!
- చందర్ ఓటమి పై అధిష్టానం పోస్టుమార్టం.
- కేసీఆర్ కేటీఆర్ సభ సక్సెస్ అయిన రామగుండం దత్తత తీసుకుంటా అన్నా కానీ ఓటమి ఎలా.
- పార్టీ ముఖ్య నాయకులతో రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి తో రిపోర్టు తీసుకున్న అధిష్టానం.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 3/అక్షరం న్యూస్:
రామగుండం నియోజకవర్గం బి ఆర్ ఎస్ అభ్యర్థి కోరు కంటి చందర్ ఓటమికి 'కోటి' కారణాలు రామగుండం లో చందర్ ఓటమిపై అధిష్టానం ఆరా తీస్తున్నట్లుగా విశ్వాసనీయ సమాచారం.రామగుండం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ గోదావరిఖని సింగరేణి స్టేడియంలో బహిరంగ సభ నిర్వహించి రామగుండంలో ఇండస్ట్రియల్ పార్క్ ఐటి పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపనలు చేసి రామగుండం దత్తత తీసుకుంటానని ప్రకటించారు.నవంబర్ 24న సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ నిర్వహించి సింగరేణి కార్మికులకు వరాలు ప్రకటించి రామగుండం ప్రజల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం పై నమ్మకం కల్పించారు. చందర్ నామినేషన్ భారీ ర్యాలీకి జనాలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. పార్టీ అధిష్టానం పూర్తిస్థాయిలో చందర్ కు సహకరించిన ఎన్నికల లెక్కింపులో ఎందుకు వెనుక పడ్డాడని అధిష్టానం సీరియస్ గా ఆలోచిస్తుంది.అన్ని కార్యక్రమాలకు కార్పొరేటర్లు సహకరించిన చివరి క్షణంలో 29 న చందర్ కనబడకుండా పోవడమే ఓటమికి గల కారణం అనేది స్పష్టమవుతున్నట్లుగా అధిష్టానం ఆలోచన చేస్తుంది. చివరి రెండు మూడు రోజుల్లో అన్ని ప్రాంతాల్లో పర్యటించకపోవడం జనాలను కలవకపోవడం కూడా కారణం అని చర్చిస్తున్నట్లు తెలుస్తుంది.అధిష్టానం నియోజకవర్గానికి పంపించిన పార్టీ ఫండ్ ఏమైందనేది ప్రశ్నార్థకంగా మారింది. రామగుండం నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరించిన నారదాసు లక్ష్మణరావు ఇక్కడ జరిగిన ప్రతి రిపోర్టును అధిష్టానికి అందించినట్లుగా తెలుస్తోంది.పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కోలేటి దామోదర్ తో కూడా అధిష్టానం మాట్లాడి ఎందుకు రామగుండం అభ్యర్థి చందర్ కు 35 వేల ఓట్లే వచ్చాయి మెజార్టీ బిఆర్ఎస్ అభ్యర్థికి ఎందుకు రాలేదు అనే కారణాలు టిఆర్ఎస్ కార్పొరేటర్లకు ఎందుకు ప్రాముఖ్యత ఇవ్వలేదని విషయాలపై అధిష్టానం ఆరా తీస్తున్నట్లుగా తెలుస్తుంది.నవంబర్ 29న కోరుకంటి చందర్ ఎక్కడికి వెళ్ళాడు ఏమైనాడు జనాల్లో ఎందుకు లేడు ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఎందుకు ఉండలేదు అనేది ఎక్కడ ఉన్నాడనే విషయాలపై టిఆర్ఎస్ అధిష్టానం పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లుగా సమాచారం. రామగుండంలో అసలేం జరిగింది ఎందుకు పోలింగ్ ఏజెంట్లు లేరు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారం చేసే బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఎందుకు లేరు అనేది ఆరా తీస్తున్నట్లు పలువురు ముఖ్యనాయకులు పేర్కొన్నారు.పార్టీ ఫండ్ ఖర్చు పెట్టకుండా కావాలనే ఎలా ఓటమి తప్పదు అన్న ఉద్దేశంతోనే చందర్ అలా వ్యవహరించి ఉంటాడని అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి.సీఎం సభకు,కేటీఆర్ సభకు పెద్ద మొత్తంలో పార్టీ డబ్బులు ఇచ్చిందనే వాదన వినిపిస్తుండగా కార్పోరేటర్లకు సరిగా డబ్బులు పంచలేదని ఆరోపణలు కార్పొరేటర్లు బహిరంగంగానే వ్యక్తం చేశారు.జనాలను తరలించిన డబ్బులు కూడా ఇవ్వలేదనేది ఒక కారణంగా ఉంది.రామగుండం కార్పొరేషన్లను 36 టిఆర్ఎస్ కార్పొరేటర్లకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇచ్చి మిగతా అమౌంట్ ఇవ్వకుండా చందర్ తనకు తానే స్వయంకృపరాధం చేసుకున్నట్లుగా బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. రామగుండంలో చందర్ వ్యవహారం పై అధిష్టానం సీరియస్ గా ఉన్నట్లుగా విశ్వాసనీయ సమాచారం. త్వరలోనే పార్టీలోని పదవుల్లో మార్పులు చేర్పులు ఉంటాయని పెద్దపెల్లి జిల్లా టిఆర్ఎస్ అధ్యక్ష పదవిని కూడా మార్చే అవకాశం ఉందని అంచనాకు వస్తున్నట్లుగా తెలుస్తుంది.సీఎం కేసీఆర్ సింగరేణి స్టేడియంబహిరంగ సభలో కౌశిక్ హరి పేరును పదే పదే గుర్తు చేయడం అదేవిధంగా పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్గా వ్యవహరిస్తున్న కోలేటి దామోదర్ పై మంచి అభిప్రాయం ఉండడంతో వారిద్దరిలో ఎవరో ఒకరికి పార్టీ బాధ్యతలు అప్పగించే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లుగా పలువురు ముఖ్య నాయకులుఅభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి మక్కాన్సింగ్ చందర్ పై 56 వేల పైచిలుకు ఓట్లతో గెలవడం చందరకు 35వేల ఓట్లతో సరిపెట్టుకోవడం ఎన్నికల ఫలితాలపై అధిష్టానం సీరియస్ గా ఆలోచిస్తున్నట్లుగా సమాచారం. రామగుండం నియోజకవర్గం టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ వ్యవహరించిన తీరు ఎన్నికల్లో ఖర్చుపెట్టిన వివరాలను ఇప్పటివరకు అధిష్టానానికి తెలియజేయకపోవడంపై పార్టీ అధిష్టానం పోస్టుమార్టం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. రామగుండం నియోజకవర్గంలో నాలుగు సార్లు పోటీ చేసిన చందర్ చివరి క్షణంలో పార్టీ టికెట్ పొంది ఎందుకిలా జరిగిందని ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించాడనే దానిపై పార్టీ అధిష్టానం సుదీర్ఘంగా సీరియస్ గా చర్చించి రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న పొరపాట్లపై కఠిన నిర్ణయాలు తీసుకొని అమలు చేసే ఆలోచనతో ఉన్నట్లుగా సమాచారం.

# ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

- బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు
- పొన్నం ప్రభాకర్ కు అభినందనలు
- బిఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్




హుస్నాబాద్/సిద్దిపేట,డిసెంబర్ 03(అక్షరం న్యూస్) ఎన్నికల్లో తనపై నమ్మకంతో విశ్వాసంతో ఓటు వేసిన ప్రజలకు, అలాగే తనకోసం ఎన్నికల్లో పనిచేసిన కష్టపడిన కార్యకర్తలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు రుణపడి ఉంటానని హుస్నాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ అన్నారు. ఆదివారం ఎన్నికల కౌంటింగ్ ముగిసిన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజాతీర్పును గౌరవిస్తున్నామని. గడచిన పదేళ్లలో హుస్నాబాద్ శాసనసభ్యునిగా తనను ప్రజలు ఎంతో ఆదరించారని గుర్తుచేసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో మంత్రుల సహకారంతో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని తెలిపారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని కార్యకర్తలు ఎవరు నిరాశ చెందవద్దని, అధైర్య పడవద్దని కోరారు. తనతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు శ్రేణులు ఇకముందు కూడా ప్రజాక్షేత్రంలో ప్రతిపక్షంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తనకోసం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో శక్తివంచన లేకుండా కృషి చేశారని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సతీష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకున్నట్టు ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థం అవుతుందని అన్నారు. తనకు సహకరించిన హుస్నాబాద్ ప్రజలకు అధికారులకు ప్రభుత్వ సిబ్బందికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో పార్టీ ఓటమికి కారణాలను కూడా కార్యకర్తలతో త్వరలో సమీక్షిస్తామని తెలిపారు.

పొన్నం ప్రభాకర్ కు అభినందనలు తెలిపిన సతీష్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ స్థానం నుండి పోటీ చేసి గెలుపొందిన తన ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కు బి అర్ ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చేందుకు, అలాగే హుస్నాబాద్ నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేయాలని, స్థానికంగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను రాబోయే ఐదేళ్లలో నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు.

## లక్ష్మీనారాయణకు నివాళు లర్పించిన రావుల గోపి గౌడ్..



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)
తల్లాడకు చెందిన రంగస్థల కళాకారుడు, వైరా జడ్పిటిసి నంబూరు కనకదుర్గ భర్త లక్ష్మీనారాయణ ఆదివారం గుండెపోటుతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న రసమయి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు, గౌడ్ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్ ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతుని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంగస్థలం కళాకారుడుగా లక్ష్మీనారాయణ అనేక పాత్రలు పోషించారని గుర్తు చేశారు. ఆయన ఆకాల మృతి కలరంగానికి తీరని లోటు అన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.



# మార్పును కోరుకున్న పరకాల ప్రజలు..

**కాంగ్రెస్ గెలుపుతో సంబరాలు జరుపుకున్న నాయకులు...**



హనుమకొండ /పరకాల/ డిసెంబర్ 03, అక్షరం న్యూస్.
పరకాల నియోజకవర్గంలో ఉత్కంఠ పరిస్థితుల మధ్య ఆదివారం పరకాల ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన రేవూరి ప్రకాశ్ రెడ్డి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పై విజయం సాధించారు. గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ జెండా మోస్తూ అవకాశం కోసం ఎదురు చూస్తూ ఉండగా ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో ఒక్కసారిగా సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం సాయంత్రం పరకాల పట్టణంలోని బస్టాండ్ కూడాలిలో బాణ సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పరకాల నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం...

- భద్రాచలం నియోజకవర్గం ప్రజల ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్న..
- నేను ఓడినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి భద్రాచల ప్రాంత సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి భద్రాచల ప్రాంతాన్ని అభివృద్ధి చేసే దిశగా పయనం చేస్తాను.
- సార్వత్రిక ఎన్నికల్లో నాకు ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు.
- పొదెం వీరయ్య



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 3/ అక్షరం న్యూస్ : పొదెం వీరయ్య నివాసంలో ఏర్పాటుచేసిన పత్రికాసమావేశంలో వీరయ్య మాట్లాడుతూ. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన రోజు నుంచి అహర్నిష్షలు కష్టపడిన మా పార్టీ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఎన్నికల్లో వచ్చిన ఫలితం చూసి బాధ, అసంతృప్తి ఏమీ లేదు రాజకీయాల్లో ఇలాంటివి సహజం.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి, భద్రాచల ప్రాంత సమస్యలన్నిటిని తీర్చే దిశగా పయనం చేస్తా.గతం కంటే రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తా. భద్రాచల ప్రాంతాన్ని భద్రాచల ప్రజలను వదిలి ఎక్కడికి వెళ్లే ప్రసక్తే లేదు. భద్రాచలంలోనే ఉండి భద్రాచల ప్రాంతంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా.ఎన్నికల్లో నాకు సహకరించిన టిడిపి, సిపిఐ నాయకులకు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసునాగ సతీష్, సత్య లింగం, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, వరుణ్,రసమల రాము, చెంచు సుబ్బారావు,సిద్ది గణేష్,టిడిపి నాయకులు కుంచాల రాజారాం,కంభంపాటి సురేష్, కోనేరు రాము, చిట్టిబాబు, కొమ్మనపల్లి ఆదినారాయణ, పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, కట్ట కళ్యాణి, జగ్గా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నన్ను నమ్మి ఓట్లు వేసిన ఓటరు మహాసేయులకు పాదాభివందనాలు

**డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచల నియోజకవర్గ ఎమ్మెల్యే**




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /డిసెంబర్ 3 /అక్షరం న్యూస్ : భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో నాకు బిఆర్ఎస్ పార్టీ బి ఫామ్ ఇచ్చి ప్రజాక్షేత్రంలో గెలిసి రమ్మని చెప్పినటువంటి మా పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి ఈ గెలుపు అంకితంటిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా, నా గెలుపుకు కృషిచేసిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు, అభినందనలు, గెలుపుకు కృషి చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ మరియు భద్రాద్రి నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి తాతా మధు కి ప్రత్యేక కృతజ్ఞతలు, సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తాండ్ర వెంకటరమణారావుకిఅలాగే పుర ప్రముఖులకు, వ్యాపారస్తులకు, నా మిత్రులకు, నా శ్రేయోభిలాషులకు, ధన్యవాదాలు,రాష్ట్రంలో నా గెలుపులో ఎంతో ప్రత్యేకత ఉందని ,ఈ సందర్భంగా తెలియపరుస్తున్న, నన్ను నమ్మి ఓట్లు వేసిన ఓటరు మహాసేయులకు పాదాభివందనాలు నా సాయశక్తుల ప్రజాక్షేత్రంలో ప్రజా సంక్షేమం గురించి ప్రజల్లో ఉంటానని మీకు తెలియపరుస్తున్నాను,



## మెనూర్ గ్రామంలో కాంత రావు గెలుపు సంబురాలు

మద్నూర్ / డిసెంబర్ 03(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ నియోజక వర్గం ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మి కాంత రావు విజయం సాధించడం జరిగింది. మద్నూర్ మండలం మెనూర్ గ్రామ ప్రజలు జాంషెడ్ వార్ అశోక్ పటేల్, స్థానిక సర్పంచ్ విట్టల్ గురుజీ, జుబ్రే సురేష్, మేరాజ్, సాయిబాబా, సిరాజ్ (కిరాణా ) ఆధ్వర్యంలో కార్యకర్తలు బాణా సంచాలు, టపాసులు పేల్చి రంగుల్లు చల్లుకొని విజయనందోత్సవం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని అన్ని వాడ వాడాలో బ్యాండు బజాతో కాంత గెలుపు విజనందోత్సవం నిర్వహించి సంబురాలు చేస్కోవడం జరిగింది. మెనూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ కల్పించి కాంత రావు విజయంలో భాగస్వామ్యం కావడం జరిగింది. ఈ విజయోత్సవం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





## నవ శకానికి నాంది...

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలది చారిత్రాత్మక తీర్పు..
- పాలేరులో భారీ మెజారిటీ అందించిన ప్రజలకు శిరస్సు వంచి వందనాలు..
- సుపరిపాలన అందించి తెలంగాణ ప్రజల రుణం తీర్చుకుంటాం...
- పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రజలు నవశకానికి నాంది పలుకుతూ..మొత్%శీ% పది సీట్లకు గాను..9 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం హర్షణీయమని కాంగ్రెస్ పాలేరు అసెంబ్లీ విజేత పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆనంద వ్యక్తం చేశారు. ఆదివారం జరిగిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో 56,460 ఓట్ల భారీ మెజారిటీ తో పాలేరులో తనను గెలిపించిన ప్రజలకు

శిరస్సు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో నిరంకుశ బీఆర్ఎస్ పాలకులను ఇంటికి సాగనంపి , కాంగ్రెస్ కు పట్టం కట్టడం పట్ల ఆనంద వ్యక్తం చేశారు. పాలేరు తో పాటు మిగిలిన స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారాన్ని కట్టబెట్టిన తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ రాజ్యం ద్వారా సుపరిపాలన అందించి వారి రుణం తీర్చుకుంటామని ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## ఓయూ వేదికగా తెలంగాణ రావడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి ఉద్యమ నాయకుడు లోకేష్ యాదవ్..



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 3 (అక్షరంన్యూస్)**

తెలంగాణ వచ్చిన తర్వాత కూడా నిరుద్యోగులు, పేద ప్రజల సమస్యలు, తాడిత, పీడిత, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడే యువ నాయకుడు, విద్యార్థి ఉద్యమ రథసారథి నేడు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పాటుకు కీలక పాత్ర పోషించిన టిపిసిసి కార్యదర్శి లోకేష్ యాదవ్ కి మా అభినందనలు.

# భద్రాద్రిలో బి ఆర్ ఎస్ ఘనవిజయం

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 3 /అక్షరం న్యూస్ : భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయకేతనం ఎగురవేశారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పై 6319 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలోని ఐదు మండలాలలో మొత్తం 1,48,661 2 0 1,17,447 పోలయ్యాయు. వీటిలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు 52,612 ఓట్లు సాధించి గెలుపొందగా, రెండవ స్థానంలో ఉన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య 46,293 ఓట్లతో ప్రస్తుతం గెలుపొందిన వెంకట్రావు 2018 ఎన్నికలలో పొదెం వీరయ్య చేతిలో ఓడిపోయారు. పట్టణంలో ప్రముఖ వైద్యులు కావడం, గతంలో ఓడిపోయారానే సానుభూతి, సేవా భావం కలిగి ఉండటంతో వెంకట్రావుకు భద్రాద్రి ప్రజలు పట్టం కట్టారు. ఇది బీఆర్ ఎస్ విజయం అనేకంటే, అభ్యర్థి విజయం అని చెప్పాలి. భద్రాచలం అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు విస్మరించినా,



భద్రాచలం లో బీఆర్ ఎస్ అభ్యర్థికి పట్టం కట్టడం విశేషం. తాజా ఎమ్మెల్యే వీరయ్య ప్రతిపక్ష కాంగ్రెస్ లో ఉండి భద్రాద్రి అభివృద్ధికి నిధులు తీసుకురాకపోవడం వలన వీరయ్య ఓటమి చవిచూశారు. తెల్లం వెంకట్రావు మొట్ట మొదటి సారి అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు.

### అనవాయితీ తప్పలేదు

రాష్ట్రంలో అధికారం చేపట్టే పార్టీకి చెందిన అభ్యర్థి భద్రాచలం లో గెలవకపోవడం ఇక్కడ కొన్ని సంవత్సరాలుగా వస్తున్న అనవాయితీ. అలాగే ఉమ్మడి జిల్లాలో 2014 ఎన్నికలు నుండి, ఈ ఎన్నికల వరకు మూడు ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో ఒక్క సీటు మాత్రమే బీఆర్ ఎస్ గెలుచుకుంటుంది.

### కాంగ్రెస్ తీర్థం తీసుకుంటారా..

భద్రాచలం లో గెలుపొందిన బీఆర్ ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పొంగులేటి అనుచరునిగా ఉన్న తెల్లం, పొంగులేటి తో పాటు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కానీ టిక్కెట్ రాదనే ఆలోచనతో మళ్లీ యూటర్న్ తీసుకుని బీఆర్ ఎస్ గూటికి వచ్చారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయనుండటంతో వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం తీసుకునే అవకాశం ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# తెలంగాణ కొత్త డీజీపీగా రవి గుప్తా..

డిసెంబర్ 3 /అక్షరం న్యూస్ :

తెలంగాణకు కొత్త డీజీపీగా రవి గుప్తా నియమితులయ్యారు. రవి గుప్తా 1990 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంతో పాటు ఏసీబీ డైరెక్టర్ జనరల్‌గా(డీజీ) బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రవి గుప్తా హెూం ప్రిన్సిపల్ సెక్రటరీగా పని చేశారు. కాగా, డీజీపీ అంజనీ కుమార్ ను ఎన్నికల సంఘం సస్పెండ్ చేయగా.. ఆయన స్థానంలో రవి గుప్తా వచ్చారు.

రేవంత్ రెడ్డిని అంజనీ కుమార్ కలవడం పట్ల ఈసీ సీరియస్ అయ్యింది. ఎన్నికల ఫలితాల విడుదల మధ్య టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని కలవడం ఎన్నికల కోడ్ ఉల్లంఘనగా పరిగణించిన ఎన్నికల సంఘం.. అంజనీ కుమార్ ను సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. రేవంత్ రెడ్డిని కలిసిన కాసేపటికే ఎన్నికల సంఘం ఆయనపై చర్యలు తీసుకుంది. ఇక, మహేష్ భగవత్, సంజయ్ కుమార్ జైన్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

# దొరఅహంకారపై ప్రజల తిరుగుబాటు

- కెసిఆర్ అహంకారంపై అంకుశం
- పదేళ్ల కెసిఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం
- కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం కట్టబెడుతూ తీర్పు
- కుటుంబ పాలనను ఈసడించుకున్న తెలంగాణ జనం
- ప్రజల తిరుగుబాటులో ఓటమి చెందిన కెసిఆర్, మంత్రులు
- కామారెడ్డిలో ఘోరంగా ఓటమి చెందిన సిఎం కెసిఆర్
- పలువురు మంత్రులు పరాజయం..కాంగ్రెస్ ప్రముఖుల గెలుపు
- కొడంగల్‌లో రేవంత్ రెడ్డి ఘన విజయం..
- పనిచేయని జనసేన మంత్రం
- అనూహ్యంగా బలం పెంచుకున్న బిజెపి
- పాటీచేసిన ఒక్క స్థానంలో సిపిఐ విజయం
- పాలేరులో డిపాజిట్ కోల్పోయిన సిపిఎం నేత తమ్మినేని వీరభద్రం



హైదరాబాద్, డిసెంబర్3(అక్షరంన్యూస్)

పదేళ్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మార్పు జరిగింది. ప్రజలు కోరుకున్న మార్పు వచ్చింది. నియంతగా తయారైన కెసిఆర్‌ను ప్రజలు ఇంటికి పంపారు. మాకొద్దీ దొరతనం అంటూ నినదించారు. ప్రగతిభవన్‌కు, సచివాలయానికి ప్రజలను దూరం చేసిన నియంతను.. వాటికే దూరం చేస్తూ ప్రజలు గట్టి తీర్పును ఇచ్చారు. ఇక ఫామ్ హౌజ్‌లో నిరంతరం విశ్రాంతి తీసుకునే అవకాశం ఇచ్చారు. కెసిఆర్ అహంకారంపై అంకుశం దింపారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత మూడోసారి జరిగిన ఎన్నికల్లో ప్రజలు అహంకారపూరిత కెసిఆర్‌కు వ్యతిరేకంగా స్పష్టమైన తీర్పును ఇచ్చారు. కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారు. స్పష్టమైన ఆధిక్యాన్ని ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇచ్చారు. అధికార బిఆర్‌ఎస్‌ను కేవలం ప్రతిపక్షానికే పరిమితం చేశారు. అనూహ్యంగా బిజెపి పలుచోట్ల గెలుపొంది తన సంఖ్యను పెంచుకుంది. ఇకపోతే అన్నింటికి మించి కామారెడ్డిలో కెసిఆర్‌ను ఘోరంగా ఓడించారు. బహుశా ఎన్నికల చరిత్రలో కెసిఆర్‌కిది తొలి ఓటమిగా గుర్తించాలి. కామారెడ్డిలో బిజెపి అభ్యర్థి వెంకటరమణారెడ్డి చేతిలో పదివేల పైచిలుకు ఓట్లతో ఓటమి చెందారు. ఇక్కడ పోటీ చేసిన రేవంత్ రెడ్డి ఓటమి చెందినా..కొడంగల్‌లో భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఇకపోతే పలువురు మంత్రులు కూడా ఓటమి చెందారు. పవన్ కళ్యాణ్ ప్రచారం పనిచేయలేదు. జనసేన నుంచి పోటీ చేసిన వారంతా ఓటమి చెందారు. సిపిఐ నుంచి కొత్తగూడెం నుంచి పోటీచేసిన కూనంనేని సాంబశివరావు గెలుపొందగా..పాలేరులో పోటీ చేసిన సిపిఐ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఘోరంగా ఓటమి చెందారు. ఆయనతో పాటు పోటీచేసిన సిపిఎం అభ్యర్థులంతా ఓటమి చెందగా.. డిపాజిట్లు గల్లంతయాయి. మొత్తంగా తెలంగాణ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు అనుకూలంగా స్పష్టమైన తీర్పును ఇచ్చారు. కాంగ్రెస్‌లో గడ్డం సోదరులు వివేక్ వెంకట స్వామి, వినోద్‌లు చెన్నూరు, బెల్లంపల్లిలో విజయం సాధించారు. నల్లగొండలో కోమటిరెడ్డి సోదరులు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మావతి కూడా విజయం సాధించారు. బిజెపి అనూహ్యంగా మూడు సీట్ల నుంచి 9 సీట్లకు ఎదగడం విశేషం. పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఒంటిచేత్తో కాంగ్రెస్ పార్టీ విజయానికి చేసిన కృషి ఫలించింది. కెసిఆర్‌ను కెసిఆర్ భాషలోనే తిడుతూ..అక్రమలను ఎండగడు తూ చేసిన ప్రచారం ఫలితాన్ని ఇచ్చింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు, ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ స్వీప్ చేసింది. ఉత్తర, దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పలు సీట్లను గెలుచుకుంది. గతంలో గెల్చి, అధికార బిఆర్‌ఎస్‌లో చేరిన 9మంది ఎమ్మెల్యేలు ఓడిపోయారు. కొత్తగా వచ్చిన పలువురు మహిళలు కూడా విజయం సాధించడం విశేషం. మొత్తంగా తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించింది. ఈసారి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టబెట్టారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా స్పష్టమైన మెజార్టీ సాధించింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో బీఆర్ఎస్ గెలుపొందగా.. మిగిలిన అన్ని జిల్లాల్లో సంపూర్ణంగా కాంగ్రెస్ అధిక్యంలో నిలిచింది.బెల్లంపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వినోద్, వేములవాడ లో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ విజయం సాధించారు. తొలిసారిగా రాజకీయాల్లోకి వచ్చి మెదక్ బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ విజయం సాధించారు. హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, నల్లగొండలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం, మునుగోడులో కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి, నాగార్జున సాగర్‌లో జానారెడ్డి కొడుకు జయవీర్‌రెడ్డి విజయం సాధించారు. మంథనిలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు, జగిత్యాలలో జీవన్ రెడ్డిలు గెలుపొందారు. నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్‌రావు, దేవరకొండలో కాంగ్రెస్ అభ్యర్థి బాలు నాయక్ గెలుపు పాలేరులో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి గెలుపొందారు. ఇకపోతే కేంద్రమంత్రి, బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డికి సొంత నియోజకవర్గంలో షాక్ తగిలింది. అంబర్‌పేటలో బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ మరోమారు విజయం సాధించారు. ఇక్కడ పోటీ చేసిన మాజీమంత్రి కృష్ణయాదవ్ ఓటమి చెందారు. అలాగే దుబ్బకాలో బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ఓటమి పాలయ్యారు. ఇక్కడ మెదక్ ఎంపి, బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయం సాధించారు. నిర్మల్‌లో బీజేపీ అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి విజయం సాధించగా, ముషీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ముఠా గోపాల్ గెలుపొందారు. బాన్సువాడలో బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి విజయం సాధించారు. మేడ్చల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి గెలుపొందారు. సనత్‌నగర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ , మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి సబిత గెలుపొందారు. కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి వివేక్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గెలుపొందారు. చాంద్రాయణగుట్టలో అక్బరుద్దీన్ ఓవైసీ గెలుపొందారు. తెలంగాణలో కాంగ్రెస్ ధాటికి పోటీ చేసిన మంత్రులు చాలా మంది ఓటిమి బాటపట్టారు. జనాల్లో ఉంటూ భారీగా ఖర్చు పెట్టిన వాళ్లు విజయం సాధించారు. అలాంటి వారిలో మంత్రి మల్లారెడ్డి ఒకరైతే... సనత్‌నగర్ నుంచి తలసాని శ్రీనివాస్ యాదవ్ మరోసారి గెలుపొందారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో చాలా మంది మంత్రులు ఓడిపోయినా మంత్రి మల్లారెడ్డి మాత్రం మరోసారి విజయం సాధించారు. మేడ్చల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన రెండోసారి విజయం సాధించారు. ఈసారి మల్లారెడ్డి తోటకూర వజ్రేశ్ యాదవ్‌పై విజయం సాధించారు. ఇక్కడ పోటీలో ఉన్న బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మూడో స్థానానికి పరిమితం అయ్యారు. ప్రముఖ విద్యాసంస్థల అధినేతగా 2014లో టీడీపీ తరుఫున మొదటి సారి మల్కాజిగిరి నుంచి పోటీ చేశారు. 2014లో ఎంపీగా విజయం సాధించారు. తర్వాత ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. 2018 ఎన్నికల్లో కారు గుర్తుపై పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి అయిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిపై 88వేల ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. అప్పటికే ఎమ్మెల్యేగా ఉన్న సుధీర్ రెడ్డికి బదులు మల్లారెడ్డికి టికెట్ ఇచ్చారు. మల్లారెడ్డి విజయం సాధించిన తర్వాత ఆయన మంత్రిగా కూడా పని చేశారు. సనత్‌నగర్ నియోజకవర్గం నుంచి మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ హ్యాట్రిక్ సాధించారు. మొత్తంగా ఆయన ఆరు సార్లు విజయం సాధించారు. ఒక ఉపఎన్నికతోపాటు మూడుసార్లు సికింద్రాబాద్ నుంచి మూడు సార్లు సనత్ నగర్ నుంచి జయకేతనం ఎగరేశారు. 2014 వరకు తలసాని టీడీపీలో ఉండే వారు. మారిన రాజకీయ పరిస్థితులతో ఆయన బీఆర్ఎస్‌లో చేరి మంత్రి అయ్యారు. 2018లో విజయం సాధించి మరోసారి మంత్రి అయ్యారు. 2018లో తన సమీప ప్రత్యర్థి టీడీపీ అభ్యర్థి కూన వెంకటేష్ గౌడ్‌పై విజయం సాధించారు. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి తుల ఉమపై విజయం సాధించారు. మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఐదోసారి విజయం సాధించి సత్తా చాటారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున విజయం సాధించిన సబితా ఆ తర్వాత మారిన రాజకీయ పరిస్థితులతో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పుడు కారు గుర్తుపై పోటీ చేసి ఐదోసారి విజయం సాధించారు. కాంగ్రెస్ తరపున పోటీ చేసిన కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిపై భారీ విజయం నమోదు చేసుకున్నారు. గత ఎన్నికల్లో ఆమె బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన తీగల కృష్ణారెడ్డిపై ఆమె తొమ్మిదివేల ఓట్ల తేడాతో విజయం సాధించారు.

# మూడు రాష్ట్రాల్లో వికసించిన కమలం

- మధ్యప్రదేశ్‌లో మళ్లీ అధికారం
- రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లలో చేజారిని విజయం



**న్యూఢిల్లీ, డిసెంబర్3**అక్షరం న్యూస్ :
నాలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. తెలంగాణ మినహా మూడు రాష్ట్రాల్లో బిజెపి అనూహ్య విజయం సాధించింది. ఎగ్జిట్ ఫలితాలకు భిన్నంగా ఛత్తీస్‌ఘడ్ తో పాటు మధ్యప్దరేశ్, రాజస్థాన్‌లో విజయం సాధించింది. ఇందులో మధ్యప్రదేశ్‌లో మరోమారు అధికారాన్ని నిలబెట్టుకుంది. ఛత్తీస్‌ఘడ్‌లో, రాజస్థాన్‌లోనూ సంపూర్ణ మెజార్టీ సాధించింది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఈ ఎన్నికలకు బిజెపికి బూస్ట్ ఇవ్వనున్నాయి. ఫలితాలతో కమలనాథుల్లో ఉత్సాహం పొంగిపొర్లుతోంది. మూడు రాష్ట్రాల్లో విజయానికి బీజేపీ అత్యంత చేరువలో ఉండటం వారిని ఆనందంలో ముంచెత్తుతోంది. మధ్యప్రదేశ్ , రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లలో బీజేపీ విజయం దిశగా దూసుకుపోతోందని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ తెలిపారు. మోదీ మ్యాజిక్‌కే ఈ క్రెడిట్ దక్కుతుందన్నారు.రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో బీజేపీ ఆధిక్యతలపరంగా ముందంజలో ఉంది. మధ్యప్రదేశ్‌లో దాదాపు గెలుపు ఖాయమైంది. రాజస్థాన్‌లో ఆధిక్యాల పరంగా మెజారిటీ మార్క్‌ను బీజేపీ దాటగా, కాంగ్రెస్ 68 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. దీంతో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ప్రధానిని ప్రశంసిస్తూ వరుస ట్వీట్లు చేశారు. మరోవైపు, మధ్యప్రదేశ్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం వైపు దూసుకుపోతుండటంతో ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ఎన్నికల ప్రచారమే విజయానికి ఎంతో దోహద పడిందని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రంలో సంక్షేమ పథకాల సక్రమ అమలులో విజయవంతమైందని, ప్రజల అభిమానాన్ని మరోసారి చూరగొందని చెప్పారు. మొత్తంగా ఉత్తరాదిలో కాంగ్రెస్‌ను బీజేపీ మరోసారి చావుదెబ్బ తీసింది. మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ఘోర పరాభవాన్నిమూటగట్టుకుంది. రాజస్తాన్‌లో హోరాహోరి పోరు తప్పదనుకున్నా ఫలితాలు మాత్రం అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. సాయంత్రం ఆరు గంటలకు వెలువడ్డ ఫలితాల ప్రకారం.. బీజేపీ 115 స్థానాలలో ఆధిక్యంలో ఉండగా కాంగ్రెస్ 68 స్థానాలలో మాత్రమే ముందంజలో ఉంది. రాజస్తాన్ ఎన్నికల ఫలితాలపై తాజాగా రాష్ట్ర ముఖ్యమంతి అశోక్ గెహ్లాట్ స్పందించారు. ఫలితాలు తమకు నిరాశకు గురిచేశాయని అన్నారు. ఫలితాల వెలువడుతున్న క్రమంలో గెహ్లాట్ మీడియాతో మాట్లాడుతూ.. ఫలితాలు షాక్‌కు గురిచేస్తున్నాయి. మేము (కాంగ్రెస్) రాజస్తాన్‌తో పాటు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో కూడా ఓడిపోయాం. ఓడినా నేను ప్రజలకు అందుబాటులోకి ఉంటాను. అధికారంలో ఉన్నా లేకున్నా నేను ప్రజలతోనే ఉంటా.. అని అన్నారు. రాష్ట్ర ప్రజలు బీజేపీపై ప్రతీకారం తీర్చుకుంటారని తాను భావించానని కానీ అలా జరగలేదని తెలిపారు.

# తెలంగాణలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ

- ప్రగతిభవన్ ప్రజాభవన్‌గా మార్పు
- ప్రజలకు అందుబాటులో సచివాలయం, ప్రజాభవన్
- ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం
- కాంగ్రెస్ విజయం తరవాత రేవంత్ రెడ్డి వెల్లడి
- గాంధీభవన్ వద్ద విజయోత్సాహం..

**బాణాసంచా కాల్చి సంబరాలు**



**హైదరాబాద్, డిసెంబర్3** అక్షరం న్యూస్ :
తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని, ప్రజాస్వామిక తెలంగాకు శ్రీకారం చుడతామని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగరెస్ విజయాన్ని తెలంగాణ ప్రజలకు అంకితం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా తొలి అమరుడు శ్రీకాంతాచారికి నివాళి అర్పించారు. కాంగ్రెస్ విజయం సాధించిన తరవాత ఆయన పరిశీలకులు మాణిగం ఠాక్రే తదితరులతో కలసి గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రగతి భవన్ ఇక బీఆర్ అంబేద్కర్ ప్రజా భవన్‌గా ఉంటుందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ ప్రగతి భవన్ ఇక సామాన్యులకు తలుపులు తెరుస్తుందన్నారు. సచివాలయం ఇక సామాన్యుడికి తెరుచుకుంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామిక విలువలు పెంపొందించడానికి జర్నలిస్టులు సహకరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయానికి మద్దతు పలికిన తెలంగాణ జన సమితి నేత కోదండరామ్, మిత్ర పక్షం సీపీఐకి, సీపీఐ మాజీ రాజ్యసభ్యుడు అజీజ్ పాషాలకు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ ప్రజా భవన్ గా ప్రగతి భవన్ మారుతుందన్నారు. ఇక నుంచి ప్రగతి భవన్ కాదు.. ప్రజా భవన్.. అది ప్రజల ఆస్తి.. ప్రజల కోసం వినియోగిస్తాం అని రేవంత్ రెడ్డి చెప్పారు. రేపటి భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని ప్రభుత్వం పని చేస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. 2004-14 మధ్య కాలంలో అందించిన ప్రజా పాలన అందిస్తాం అని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిర్మాణాత్మక సూచనలు చేయాలని బీఆర్ఎస్ నాయకత్వాన్ని కోరారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, సోనియాగాంధీకి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు, సోదరుడిగా అండగా నిలిచిన, స్ఫూర్తి నిచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి, తనతో సమానంగా ప్రచారంలో పాల్గొన్న ప్రియాంక గాంధీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఏడున్నరేండ్లుగా మహరాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా, రాష్ట్ర హోం మంత్రిగా పనిచేసి, తెలంగాణ పీసీసీ కార్యవర్గానికి ఇన్‌చార్జిగా పార్టీలో సమస్యలు పరిష్కరించినా మాణిక్ రావు ఠాక్రేకు రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఇంతకుముందు పీసీసీ అధ్యక్షుడిగా తన ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించిన, ఎంపీ మాణిక్ రావ్ ఠాగూర్‌లకు, పార్టీ విజయం కోసం నెలల తరబడి తెలంగాణలో పని చేసిన ఏఐసీసీ కార్యదర్శులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలకంగా వ్యవహరించిన 30 లక్షల మంది నిరుద్యోగులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. ఇక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విజయశాంతికి ధన్యవాదాలు తెలిపారు. ఇదిలావుంటే గాంధీభవన్ వద్ద ఉదయం నుంచే కోలాహలం నెలకొంది. నేతలు , కార్యాకర్తలు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ శ్రేణులు మిఠాయిలు తినిపించుకున్నారు. కాంగ్రెస్ నినాదాలతో గాంధీభవన్ పరిసరాలు దద్దరిల్లాయి.

# అనూహ్య ఫలితాలతో కెసిఆర్ ఖంగు

- సిఎం పదవికి రాజీనామా సమర్పణ
- వెంటనే ఆమోదించిన గవర్నర్ తమిళసై



**హైదరాబాద్, డిసెంబర్3** అక్షరం న్యూస్ :
తెలంగాణ సీఎం కేసీఆర్ రాజీనామా చేయడం..దానిని గవర్నర్ తమిళసై ఆమోదించడం చకచకా జరిగిపోయాయి. సీఎం పదవికి చేసిన రాజీనామా లేఖను గవర్నర్ కు కేసీఆర్ పంపించారు. కేసీఆర్ రాజీనామా లేఖను గవర్నర్ తమిళిసై ఆమోదించారు. ఈ విషయాన్ని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడే వరకు కేసీఆర్ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని గవర్నర్ తమిళిసై బీఆర్ఎస్ అధినేతకు సూచించినట్లు సమాచారం. అంతకుముందు సీఎం పదవికి కేసీఆర్ ఆదివారం సాయంత్రం రాజీనామా చేశారు. తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో సీఎం కేసీఆర్ రాజ్ భవన్ కు వెళ్లి తన రాజీనామా లేఖను గవర్నర్ కు సమర్పించారు. ఎలాంటి కాన్వాయ్ లేకుండా సాధారణం గానే రాజ్ భవన్ కు వెళ్లారు. అనంతరం గవర్నర్ తమిళిసైకి తన రాజీనామా లేఖను కేసీఆర్ సమర్పించారని సమాచారం.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమనేతగా కేసీఆర్ రాజకీయం మరోస్థాయికి చేరుకుంది. 2014లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించి తెలంగాణకు తొలి సీఎంగా కేసీఆర్ ఘనత సాధించారు. ఆపై 2018లో ఆరు నెలల ముందే ముందస్తు ఎన్నికలకు వెళ్లి ఏకంగా 88 స్థానాల్లో టీఆర్ఎస్ విజయం సాధించడంతో వరుసగా రెండోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. 2014 నుంచి నేటివరకు దాదాపు తొమ్మిదిన్నరేళ్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ తన సేవలు అందించారు. మరోవైపు ఎమ్మెల్యేగా కామారెడ్డి నుంచి కేసీఆర్ ఓటమి చెందారు. ఉత్కంఠభరితంగా సాగిన కామారెడ్డి పోరులో చివరకు బీజేపీ అభ్యర్థిని విజయం వరించింది. సమీప ప్రత్యర్థి కేసీఆర్ పై బీజేపీ నేత రమణారెడ్డి విజయం సాధించి బీఆర్ఎస్ శ్రేణులకు భారీ షాకిచ్చారు. అయితే సీఎంతో పాటు మరో పార్టీ సీఎం అభ్యర్థిని ఓడించి తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారారు బీజేపీ నేత వెంకట రమణారెడ్డి. ప్రత్యేక రాష్ట్రం సాధనే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించారు. టీఆర్ఎస్ అధ్యక్షుడైన కేసీఆర్ 14వ లోక్‌సభలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని కరీంనగర్ లోకసభ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం వహించారు. 2004 నుండి 2006 వరకు కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్రం సాధనే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించాడు. 2004లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ తో కలిసి పోటీచేసి 5 లోక్‌సభ స్థానాలు నెగ్గారు. తరువాత రాజకీయ పరిణామాలతో యూపీఏ నుంచి వైదొలిగారు. 15వ లోక్‌సభలో మహబూబ్‌నగర్ నుండి విజయం సాధించారు. 2014 జూన్ లో తెలంగాణకు కేసీఆర్ తొలి సీఎం అయ్యారు. ఆపై 2018 డిసెంబరు 7న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, డిసెంబరు 13 గురువారం మధ్యాహ్నం 1:25 నిమిషాలకు రాజ్ భవన్‌లో కేసీఆర్ తెలంగాణ ముఖ్యమంత్రిగా రెండవసారి పదవీబాధ్యతలు చేపట్టారు. గ్యాప్ లేకుండా ఎక్కువ కాలం సీఎంగా బాధ్యతలు నిర్వర్తించిన నేతల్లో ఒకరిగా కేసీఆర్ నిలిచారు. ఇకపతోఏ గజ్వేల్ నియోజకవర్గం నుంచి ఈటెల రాజేందర్‌పై 45వేలకు పైగా ఓట్లతో గెలుపొందారు.

# హ్యాట్రిక్ సాధిస్తామన్న గురి తప్పింది

**హైదరాబాద్, డిసెంబర్3**అక్షరం న్యూస్
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఎన్నికల ఫలితాలపై స్పందించారు. ఓటమిని అంగీకరించిన ఆయన ట్విట్టర్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి ఆయన అభినందనలు తెలిపారు. మీకు అంతా శుభం కలగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. అలాగే తమకు రెండు సార్లు అవకాశమిచ్చిన తెలంగాణ ఓటర్లకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు వచ్చిన ఫలితాలను చూసి మేము బాధపడడం లేదు. కానీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యాం. అయితే ఈ ఓటమి నుంచి మేము నేర్చుకుంటాం. తిరిగి బలంగా పుంజుకుంటాం. హ్యాట్రిక్ సాధిస్తామన్న మా గురి తప్పింది. దీనికి వయస్సు అయిపోదు... గురి తప్పింది అంతే అని ట్వీట్‌లో పేర్కొన్నారు. రెండు సార్లు అధికారాన్ని ఇచ్చిన తెలంగాణ ప్రజలకు ఈ సందర్భంగా కేటీఆర్ ధన్యవాదలు తెలిపారు. ఇవాళ వెలువడిన ఫలితాలు తమను ఏమీ బాధించ లేదన్నారు. కానీ అనుకున్న రీతిలో ఫలితం రాకపోవడం నిరాశకు గురిచేసిందన్నారు. తాజా ఫలితాలను ఓ పాఠంగా తీసుకొని మళ్లీ అధికారంలోకి వస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఈ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు జై కొట్టారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో గెలవడంపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితశుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల్లో కష్టపడిన బిఆర్ఎస్ కుటుంబ సభ్యుల కృషికి ధన్యవాదాలు. మీరు చేసిన పోరాటానికి సోషల్ మీడియా యోధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు.అధికారం ఉన్నా, లేకున్నా తెలంగాణ ప్రజల సేవకులమే. మనమందరం మన మాతృభూమి కోసం మనస్ఫూర్తిగా కృషి చేద్దాం. కోరుట్ల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు. గెలిచిన ఎమ్మెల్యేలందరికీ, కాంగ్రెస్ పార్టీకి అభినందనలు.దేవుడు తెలంగాణను ఆశీర్వదిస్తాడని కవిత పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి మంత్రి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని చెప్పారు. రెండు పర్యాయాలు బీఆర్ఎస్‌కు అవకాశమిచ్చిన ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీని ఆదరించారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పరిపాలన సాగాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా రేయింబవళ్లు శ్రమించిన మా పార్టీ శ్రేణులకు, ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆఖర్లో జై తెలంగాణ.. జై కేసీఆర్.. అంటూ ట్వీట్‌ను ముగించారు.

## మంథనిలో శ్రీధర్ బాబు జయకేతనం

**మరోమారు విజయం సాధించిన దుద్దిళ్ల**

**ఊరూవాడా సంబరాలు చేసుకున్న కార్యకర్తలు**

**డిసెంబర్3** అక్షరం న్యూస్
మంథనిలో మాజీమంత్రి శ్రీధర్ బాబు మరోమారు విజయకేతనం ఎగురేశారు. ఆయన తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి పుట్టా మధుపై ఘన విజయం సాధించారు. తండ్రి శ్రీపాదరావు వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని రాజకీయాల్లోకి వచ్చిన ఆయన గతంలో మంత్రిగా పనిచేశారు. ఆయన గెలుపుతో మహాదేవ్ పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటాయి, ఆదివారం వెలుబడిన అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ బాబుకు 1,01,796 ఓట్ల రాగా పుట్టా మధుకు 71,321 ఓట్లు వచ్చాయి. 30,475 ఓట్ల మెజార్టీతో విజయం సాధించినట్లు అధికారులు ప్రకటించారు. దీంతో నియోజక వర్గంలోని కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు టపాసులు పేలుస్తూ డాన్స్ లు చేస్తూ విజయోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భారీ మెజారిటీతో గెలుపొందిన దుద్దిళ్ల ఐదవ సారి అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగకుండా హత్యా రాజకీయాలను ప్రోత్సహించిన బిఆర్ఎస్ పాలనలో ప్రజలందరు విసికి, వేసారి పోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారంటీల మెనిఫేస్టోను అమలు చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మార్పు వస్తుందని చెప్పిన కాంగ్రెస్ అధిష్టానం హామీలను పూర్తిగా విశ్వసించిన నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారు. మంథని నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం కోసం భవిష్యత్తు ప్రణాళిక రూపోందిచి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు తప్పకుండా విజయం సాధిస్తారని నియోజకవర్గ ప్రజలుపూర్తి విశ్వాసంతోఐదవసారి దుద్దిళ్ల ను అసెంబ్లీ కి పంపుతున్నారు.

## మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం

**న్యూఢిల్లీ, డిసెంబర్3**అక్షరం న్యూస్ మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం సాధించింది. ఈ మూడు రాష్ట్రాల్లోను ఆ పార్టీ ప్రభుత్వాలు ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో ఫలితాలపై ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. ప్రజాతీర్పుకు శిరసువంచి నమస్కరిస్తున్నానని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మూడు రాష్ట్రాల ఫలితాలు సుపరిపాలన, అభివృద్ధి వైపే ప్రజలు కట్టుబడి ఉన్నట్లు సూచిస్తున్నాయన్నారు. బిజెపికి సడలని మద్దతు ఇచ్చిన మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ ప్రజలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా పని చేయనున్నట్లు తెలిపారు. తీవ్రంగా కష్టపడిన పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అభివృద్ధి అజెండాను ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో కార్యకర్తలు సక్సెస్ అయ్యారన్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ ఎన్నికల్లో పార్టీకి లభించిన ఫలితాలు నిరుత్సాహ పరిచాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. తెలంగాణలో తమ పార్టీకి పట్ట కట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ గట్టి పోటీ ఇచ్చిందని ఆయన అంటూ లక్షలాది మంది కార్యకర్తలు చేసిన కృషికి కృతజ్ఞతలు తెలియజేశారు.' తెలంగాణ ప్రజలనుంచి అందిన తీర్పుకు రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు. చతీత్స్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో పార్టీకి ఓటు వేసిన వారికి కూడా కృతజ్ఞతలు. ఈ మూడు రాష్ట్రాల్లో ఫలితాలు కచ్చితంగా నిరుత్సాహ పరిచాయి. అయితేఈ మూడు రాష్ట్రాల్లో మేము శక్తివంచన లేకుండా పనిచేసి తిరిగి పుంజుంటాం' అని ట్విట్టర్ వేదికగా ఖర్గే అన్నారు.మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ ప్రజలు ఇచ్చిన తీర్పును వినమ్రంగా అంగీకరిస్తున్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాఃధీ అన్నారు. అయితే సైద్దాంతిక పోరు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లలో ఘన విజయం సాధించడం ద్వారా హిందీ హార్ట్‌ల్యాండ్‌పై తన పట్టును బిజెపి మరింతగా బిగించింది. అయితే తెలంగాణలో అధికార బిఆర్ఎస్‌ను గద్దెదించడంలో కాంగ్రెస్ కృతకృత్యమైంది.' మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ ప్రజలు ఇచ్చిన తీర్పును మేము వినమ్రంగా అంగీకరిస్తున్నాం. అయితే సైద్ధాంతిక పోరు కొనసాగుతుంది' అని ఎక్స్‌లో హిందీలో చేసిన పోస్టులో రాహుల్ అన్నారు. తెలంగాణ ప్రజలకు నేను కృతజ్ఞతలు చెబుతున్నాను. 'ప్రజల తెలంగాణ' చేస్తామన్న హామీని మేము కచ్చితంగా నెరవేరుస్తాం. తీవ్రంగా శ్రమించిన మద్దతు ఇచ్చిన పార్టీ కార్యకర్తలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు' అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ద్వారా తెలంగాణ ప్రజలు చరిత్ర సృష్టించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. ' ఇది రాష్ట్రప్రజల, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతిఒక్క కార్యకర్త విజయం. తెలంగాణ ప్రజలకు నా హృదయపు లోతుల్లోంచి కృతజ్ఞతలు. తెలంగాణ ప్రజల సుఖశాంతులు, ప్రగతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది' అని ప్రియాంక ఓ ట్వీట్‌లో అన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు

**పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్.చిరంజీవి**

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 03 అక్షరం న్యూస్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మూడవ తేదీన వెలువడిన నేపథ్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యేగా విజయరమణారావు విజయం సాధించినందుకు కృతజ్ఞతలు తెలిపారు పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్ 17వ వార్డ్ కోలిపాక చిరంజీవి18వ వార్డు కొలిపాక శ్రీనివాస్ అనంతరం విజయరమణారావు గెలుపు కోసం నిరంతరం కృషిచేసిన కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా పెద్దపల్లి జెండా చౌరస్తా వద్ద కాంగ్రెస్ నినాదాలతో దద్దరిల్లింది టపాకాయలు కాల్చి సీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు అనంతరం కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లిలో న్యాయం గెలిచిందని ఓటర్లు కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారని అన్నారు విజయరమణారావు ఆధ్వర్యంలో పెద్దపల్లి అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు పెద్దపల్లి నియోజకవర్గంలో పదేండ్ల పాటు అరాచకమైన పాలన కొనసాగిందని తగిన గుణపాఠం ప్రజలు చెప్పారని విమర్శించారు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి దిశగా కొనసాగుతుందని



పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక జిల్లా చైర్మన్ కొలిపాక నర్సయ్య కొలిపాక సంపత్ మౌటం శంకర్ రాజం శంకర్ రాయమల్లు పోలుదాసరి ప్రభాకర్ యాదగిరి సతీష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మార్పు కోరుకున్నారు..

- నిశ్శబ్ద ఓటింగ్... కాంగ్రెస్ కు మెజారిటీ..
- పెద్దపెల్లి జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్
- మూడు స్థానాలు 'హస్త'గతం
- దాసరి మనోహర్ రెడ్డికి హైట్రిక్ బ్రేక్
- శ్రీధర్ బాబుకు మళ్లీ దక్కిన ఘనవిజయం
- తొలిసారి అసెంబ్లీకి మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్







**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 3 అక్షరం న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు మార్పు కోరుకున్నారు. టిఆర్ఎస్ పాలనపై విసిగిపోయిన ఓటర్లు నిశ్శబ్దంగా కాంగ్రెస్కు మెజార్టీ కట్టబెట్టారు. పెద్దపల్లి జిల్లాలో మూడు స్థానాలు కాంగ్రెస్ కైవసం కావడం అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం ప్రజల స్పష్టమైన మెజార్టీకి నిదర్శనం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు జరిగిన కౌంటింగ్ లో అన్యూహ్యమైన ఫలితాలు విలువడ్డాయి. ఎన్నికల్లో ఎవరు వారిదే గెలుపు పై ధీమా ఉన్నప్పటికీ పెద్దపెల్లి జిల్లాలో మూడు స్థానాల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొన్నారు. దీంతో పెద్దపెల్లి జిల్లా మొత్తం హస్తగతం అయింది. వారిలో ఈసారి గెలిసి హైట్రిక్ సాధిస్తామని అనుకున్న పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనో రెడ్డికి ఘోర ఓటమి చెవి చూశారు దీంతో ఆయనకు బ్రేకు పడినట్లు అయింది మంథనిలో మరోసారి కూడా శ్రీధర్ బాబే గెలుపొందారు పెద్ద పెల్లి జిల్లాలో రామగుండం నియోజకవర్గం లో మొదటిసారిగా కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్సింగ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.

### సునామీ సృష్టించిన కాంగ్రెస్... మూడు స్థానాలు "హస్త"గతం...

పెద్దపెల్లి జిల్లాలో పెద్దపెల్లి రామగుండం మంథని నియోజకవర్గం హస్తం గుర్తుదే పై చేయి అయింది. మూడు స్థానాల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులే ఘనవిజయం సాధించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యేకు పోటీ చేస్తున్న టిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి 63,431 ఓట్లు వచ్చాయి. ఆయనపై రెండోసారి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావుకు ఒక లక్ష 18,108 ఓట్లు వచ్చాయి. దీంతో 54 వేల ఓట్ల మెజార్టీతో విజయనమారావు ఘన విజయం సాధించారు. మంథనిలో కూడా మూడుసార్లు ఎమ్మెల్యేకు పోటుచేసిన టిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు ఈసారి కూడా 71,580 ఓట్లు వచ్చాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్ బాబుకు 1,03,750 ఓట్లు వచ్చాయి. దీంతో 30,475 ఓట్ల మెజార్టీతో శ్రీధర్ బాబు గెలుపొందారు. రామగుండంలో టిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే ఈసారి అతి తక్కువగా 34,081 ఓట్లు వచ్చాయి. ఆయనపై పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్సింగ్ 90 వేల ఎనిమిది వందల ఇరవై ఆరు ఓట్లు వచ్చాయి. దీంతో 56 వేల 26 ఓట్ల భారీ మెజార్టీతో మొదటిసారిగా మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.

### అవినీతి, అహంకారం వల్లనే టిఆర్ఎస్ అభ్యర్థుల ఓటమి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండుసార్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వంలో పని చేసిన ఎమ్మెల్యేలలో ప్రధానంగా అవినీతి, అహంకారం వల్లనే కూటమి చెందారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధానంగా పెద్దపెల్లి జిల్లాలో 2014 లో మొదటిసారిగా ఎమ్మెల్యే గెలుపొందిన పెద్దపల్లి సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి మనో రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేయడంతో నియోజకవర్గంలోని చేపట్టిన కొన్ని అభివృద్ధి పనుల్లో అవినీతి, అక్రమాలు పెద్ద ఎత్తున చోటుచేసుకున్నాయి. దీంతోపాటు ప్రధానంగా మట్టి తవ్వకాలు, ఇటుక బట్టీల నిర్వహణ, మానేరు వాగుపై ఇసుక అక్రమ తరలింపు వంటి వాటిలో ఎమ్మెల్యే ప్రమేయం పరోక్షంగా ఉండడంతో ఎమ్మెల్యే పై తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. దీంతోపాటు ప్రతి అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే మాత్రమే పని చేయించడం ఇతర స్థానిక ప్రజాప్రతినిధులకు పనులు కల్పించకపోవడం వల్ల సొంత పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే కాకుండా ఎమ్మెల్యేకు అహంకారం సొంత పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులను పట్టించుకోకపోవడం ప్రజలను దగ్గరికి రానివ్వకపోవడం సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల ప్రజల్లో కూడా తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. రామగుండం లోని సిట్టింగ్ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ తన నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి పని చేయకపోవడంతో పాటు ఆర్ఎఫ్సిఎల్, తెలంగాణ విద్యుత్ థర్మల్ ప్లాంట్ వంటి పెద్ద పెద్ద పరిశ్రమల్లో నిరుద్యోగుల వద్ద డబ్బులు వసూలు చేసి అక్రమంగా పనులు కల్పించాలని, మోసం చేయడం వంటి తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చాయి. కార్యకర్తలను సొంత స్థానిక ప్రజాప్రతినిధులను అందుబాటుకు ఉండకపోవడం తీవ్రమైన అసంతృప్తి వచ్చింది. గత ఎన్నికల్లో ఓడిపోయిన పుట్ట మధుకు జెడ్పి చైర్మన్గా బాధ్యత ఇచ్చినప్పటికీ మంథని నియోజకవర్గంలో ఆయనకు ప్రత్యర్థి పార్టీలకు చెందిన వారిపై దాడులు చేయించడం, ప్రధానంగా గతంలో దళిత యువకుడు మంథని మధుకర్ పై హత్యా చేయించినట్లు ఆరోపణలు, గత ఏడాది క్రితం లాయరు దంపతులపై బహిరంగంగా రోడ్డుపై మధుకర్ సన్నిహితులు దాడి చేసి హత్య చేయడం వంటి హత్య రాజకీయాల విషయంలో ఆయన పై తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. ఇటువంటి కారుణాల తోపాటు ముఖ్యమంత్రి కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం పై వచ్చిన వ్యతిరేకత కలిసి పెద్దపల్లి జిల్లాలో మూడు స్థానాల్లో కూడా టిఆర్ఎస్ అభ్యర్థులు ఓటమి చెందారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# రామగుండంలో ప్రభంజనం సృష్టించిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్







- రామగుండం ఎమ్మెల్యే గా రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో చరిత్ర తిరగ రాసిన మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.
- ప్రధాన ప్రత్యర్థి పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ పై 56 వేల పై చిలుకు ఓట్ల మెజారిటీతో రాజ్ ఠాకూర్ గెలుపు.
- పంచరైన కారు,బిఆర్ఎస్ ప్రలోభాలకు లొంగని జనం, మాట నిలబెట్టుకున్న రామగుండం ప్రజానీకం.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 3/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో డిసెంబర్ 3 ఆదివారం సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రామగుండం పెద్దపల్లి మంథని నియోజక వర్గాలకు సంబంధించిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో ప్రధాన ప్రత్యర్థి పార్టీ అయినా అధికార పార్టీకి చెందిన రామగుండం ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ 35 వేలపై చిలుకు ఓట్లు రాగ కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజు ఠాకూర్ ఆయనపై అత్యధిక భారీ మెజార్టీ 56 వేల పైచిలుకు ఓట్లు సాధించి విజయ దుందుభి మోగించి రామగుండంలో ప్రభంజనం సృష్టించారు రామగుండం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు పరిశీలకుడు మక్కన్ సింగకు గెలుపొందిన సర్టిఫికెట్ను ప్రధానం చేశారు ఆయన కుటుంబ సభ్యులతో విజయోత్సవ పత్రాన్ని అందుకున్నారు. మక్కాన్సింగ్ విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆనందోత్సవాలతో ఆయనను పైకి ఎత్తుకొని నినాదాలు చేస్తూ బాలాసంచ పేలుస్తూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.రామగుండం నియోజక వర్గం పెద్దపల్లి జిల్లాలో బి ఆర్ ఎస్ కు గత 15 ఏళ్లుగా కంచుకోటగా ఉన్న పెద్దపెల్లి జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ బిఆర్ఎస్ ను క్లీన్ స్వీప్ చేస్తూ మూడు నియోజకవర్గాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది చరిత్రను తిరగరాసింది.దీంతో బిఆర్ఎస్ అభ్యర్థులు అయోమయంలో పడిపోయి ఓటమికి గల కారణాలను వెతికే పనిలో ఉన్నారు. గత కొన్ని రోజులుగా రామగుండం నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓటర్లను ఎన్నో రకాలుగా ప్రలోభాలకు గురిచేసిన రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పై అనేక నిందలు మోపిన,ఎన్ని రకాలుగా బురద చల్లే ప్రయత్నం చేసిన,నిరాధారాల రూపంలో ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు గోదావరిఖని ప్రాంత ప్రజలు పారిశ్రామిక ప్రాంతం నిర్లక్ష్యానికి గురవుతున్న తీరును దృష్టిలో ఉంచుకొని ఇటు నియోజకవర్గంలో,బి.ఆర్ ఎస్.నమ్మిన ప్రజలనే మోసం చేసిన తీరును అన్ని దృష్టిలో పెట్టుకొని గత 25 సంవత్సరాలుగా నిరంతరం ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా మారి అనునిత్యం ప్రజా పోరాటం చేస్తూ తన వంతు బాధ్యతగా మీ కోసం నేనున్నా మీకు సేవ చేసే అవకాశం కల్పించండి నా శాయసక్తులు ఒడ్డైన నా నియోజకవర్గం ప్రజల కోసం అనునిత్యం సేవ చేసుకుంటా నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో పయణించడానికి పారిశ్రామిక ప్రాంతంలో నిరుద్యోగుల కు అండగా ఉంటా అని అనునిత్యం జన సంచారంలో సేవకునిగా పనిచేస్తున్న మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ని రామగుండం రాజకీయ చరిత్రలో కని విని ఎరుగని రీతిలో మును పెన్నడూ లేని విధంగా అత్యంత భారీ



మెజారిటీతో 56 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలిచి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రామగుండం ఎమ్మెల్యేగా మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రజాదరణ చూరగొని ప్రభంజనం సృష్టించినారు.

# కొత్తగూడెంలో కూనంనేని గెలుపు పట్ల సిపిఐ పార్టీ నాయకుల సంబురాలు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 3 :** సాధారణ శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో ఖమ్మం జిల్లా కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థి జలగం వెంకట్రావు పై, సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనం నేని సాంబశివరావును ప్రజలు 23 వేల మెజార్టీతో గెలిపించిన సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోని అండర్పాస్ వద్ద సిపిఐ మండల పార్టీ కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి,స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 30న జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికలు నిజమైన ప్రజా స్వామ్యానికి సూచికగా నిలుస్తాయని అయన అన్నారు.అదేవిదంగా ఉన్న అన్నయ్యని సాంబశివరావు గెలుపు పట్ల ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు ముప్పిడి ఎల్లయ్య, చాడ ఎల్లయ్య, పండుగ మల్లేశం, బాల్నె ఉదయ్, తుడి శ్రీనివాస్, తుడి రేణు బాబు, జనిగల అంజయ్య, పండుగ మల్లేశం, సురుగు రమేష్, బిర్రు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిరంతరం పార్టీ కోసం పని చేసిన ప్రతీ ఒక్కరికి అభినందనలు

- ప్రేమతో ఓటేసి ఆశీర్వదించిన 60 వేల మంది ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు
- పెద్దపల్లి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 03 అక్షరం న్యూస్:** పెద్దపల్లి నియోజకవర్గానికి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిర్విరామంగా పార్టీ కోసం పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులకు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించిన దాదాపు 60 వేల మంది ఓటర్ మహాశయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు ఆదివారం ఎన్నికల ఫలితాల అనంతరం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు ఒక సాధారణ కార్యకర్తగా బీఆర్ఎస్ పార్టీలో చేరిన తనకు బీఆర్ఎస్ పార్టీ అవకాశం ఇవ్వగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇవ్వడం ఈ జన్మలో మర్చిపోలేనని అన్నారు గత పదేళ్లుగా బీఆర్ఎస్ కార్యకర్తగా నాయకుడిగా ఎమ్మెల్యేగా తనను ఆదరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు రెండుసార్లు తనకు ఎమ్మెల్యేగా పార్టీకి అధికారం ఇచ్చిన పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనని అన్నారు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఛైర్మెన్ లు ఎంపీపీలు జడ్పీటీసీలు మున్సిపల్ ఛైర్మెన్ లు ఏఎంసి పిఏసిఎస్ ఛైర్మెన్ లు వైస్ ఛైర్మెన్ లు వైస్ ఎంపీపీ లు మండల పార్టీ అధ్యక్షులు మండల రైతు కో ఆర్డినేటర్ లు అనుబంధ సంఘాల అధ్యక్షులు సర్పంచ్ లు ఎంపీటీసీ లు ఉప సర్పంచ్ లు మున్సిపల్ కౌన్సిలర్ లు కో ఆప్షన్ లు డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షులు రైతు సమితి గ్రామ కో ఆర్డినేటర్ లు మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ ప్రజా ప్రతి నిధులు నాయకులు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యేగా పదేళ్లపాటు తనకు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో సహకరించిన ప్రతీ ఒక్క అధికారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఫలితాలు నిరాశపరిచినప్పటికీ ప్రజా తీర్పును స్వాగతిస్తున్నామన్నారు ఎన్నికల్లో సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాట్లు తెలిపారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**రామగిరి )పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 03 అక్షరం న్యూస్:** మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన ముత్యం శంకరమ్మ కుటుంబానికి శనివారం రామగిరి సేవా సమితి సభ్యులు 10 వేల రూపాయిల ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన శంకరమ్మ బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టడం తో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణా రెడ్డి, సేవా సమితి సభ్యులు కాట రాజేందర్ గౌడ్, రాచకొండ శంకర్, అనవేని శ్రీనివాస్, కన్నూరి శ్రీనివాస్, కాట శంకర్ గౌడ్, పడాల మొగిలి గౌడ్, మామిడి హరీష్, బానుక అంజి, తదితరులు పాల్గొన్నారు...

## మంథనిలో విజయ డంకా మోగించిన దుద్దిల్ల శ్రీధర్ బాబు

- పంచరైన కారు, బిఆర్ఎస్ ప్రలోభాలకు లొంగని జనం
- పుట్ట మధుకర్ పై భారీ మెజారిటీతో గెలుపు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 03 అక్షరం న్యూస్:** మంథనిలో ప్రభంజనం సృష్టించి భారీ మెజారిటీతో గెలుపొంది విజయంక మోగించిన ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు..తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో డిసెంబర్ 3 ఆదివారం సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో రామగుండం పెద్దపల్లి మంథని నియోజక వర్గాలకు సంబంధించిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో ప్రధాన ప్రత్యర్థి పార్టీ అయినా అధికార పార్టీకి చెందిన మంథని ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్ పై 30 వేల 787 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొంది మంథనిలో విజయదుంబి మోగించారు.. మంథని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు పరిశీలకుడు శ్రీధర్ బాబుకు కు గెలుపొందిన సర్టిఫికెట్ను ప్రధానం చేశారు ఆయన కుటుంబ సభ్యులతో విజయోత్సవ పత్రాన్ని అందుకున్నారు. శ్రీధర్ బాబు విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆనందోత్సవాలతో ఆయనను పైకి ఎత్తుకొని నినాదాలు చేస్తూ బాలాసంచ పేలుస్తూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు...

## జర్నలిస్టుల సంక్షేమానికి పొన్నం సహకరించాలి

**ప్రింట్ మీడియా ప్రతినిధి హరికుమార్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 3 (అక్షరం న్యూస్):** హుస్నాబాద్ నియోజవర్గంలో పొన్నం ప్రభాకర్ గెలుపుతో అన్ని వర్గాలకు సమన్యాయం చేకూర్తుందని భీమదేవరపల్లి మండల జర్నలిస్టుల తరపు ప్రింట్ మీడియా ప్రతినిధి మాట్ల హరికుమార్ అన్నారు.హుస్నాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా 19664 మెజార్టీతో గెలుపొందిన పొన్నం ప్రభాకర్ కు ఆదివారం భీమదేవరపల్లి జర్నలిస్టుల తరుపున ప్రింట్ మీడియా ప్రతినిధి మాట్ల హరి కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ములుకనూరులో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలు పొన్నంపై నమ్మకంతో ఎమ్మెల్యే గా ఎన్నుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ నేత పొన్నం గెలుపుతో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మీడియాపై అణిచివేత ధోరణితో వ్యవహరించిందని, నూతనంగా అధికారం చేపట్టబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మీడియా స్వేచ్ఛను రక్షించాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి పొన్నం ప్రభాకర్ సహకరించాలన్నారు. రానున్న రోజుల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం పొన్నం కృషిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు.

## ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి అయిజ బిఅర్ఏస్ నాయకుల శుభాకాంక్షలు



**గద్వాల జిల్లా/అయిజ మండలం/డిసెంబర్03/అక్షరం న్యూస్:** ఆదివారం నా కర్నూల్ లో తన స్వగృహంలోఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపిన అయిజ బిఅర్ఏస్ నాయకులు. అలంపూర్ నియోజకవర్గ లో చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన అలంపూర్ నియోజకవర్గ బిఅర్ఏస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు 30వెయిల పై చిలుకు భారీ మెజారిటీతో విజయం సాదించడంతో చల్లా వెంకట్రామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసిన శుభాకాంక్షల తెలిపిన అయిజ బిఅర్ఏస్ నాయకులు అయిజ మండల బిఅర్ఏస్ పార్టీ ఇంఛార్జి వావిలాల రంగారెడ్డి అయిజ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాల నరసింహులు, 17 వ వార్డు కౌన్సిలర్ శ్రీ శశికళ, 13 వ వార్డు కౌన్సిలర్ పూజారి వెంకటేష్, బి అర్ ఏస్ నాయకులు చాకలి హుస్సేన్,ఎండీ ఖాజా,నేస వెంకటేష్, మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ ఎండీ రఫీ,అయిజ బి అర్ ఏస్ పార్టీ సోషల్ మీడియా మాల వీరేష్,లక్ష్మి కాంత్,బాషా తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి కార్మిక లోకానికి ఐ ఎన్ టి యు సి తరపున కృతజ్ఞతలు.

- సింగరేణి కోల్బెల్ట్ ఏరియాలో 11 నియోజకవర్గాలకు గాను11 నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీ విజయం
- ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 3/అక్షరం న్యూస్:** సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలోని 11 నియోజకవర్గాల కు గాను 11 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించింది. సింగరేణి కార్మిక లోకానికి ఐఎన్టీయూసీ తరపున యూనియన్ జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. దీనికి ప్రధానమైన కారణం ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ గత నెలలో బొగ్గు గని పరిసర ప్రాంతా ల్లో విస్తృతంగా పర్యటించి బొగ్గు గని కార్మికులతో మమేకమై సింగరేణి కార్మికుల కష్టసుఖాలు విచారించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత వాటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్మికులకు ఒక భరోసా కల్పించడం జరిగింది. సింగరేణి కోల్బెల్ట్ ఏరియాలో పర్యటించి సింగరేణి కార్మికుల కష్టసుఖాలు తెలుసుకున్నందుకుగాను నేత రాహుల్ గాంధీ కి ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి పక్షాన సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలుపుతూ కోల్ బెల్ట్ వ్యాప్తంగా 11 నియోజక వర్గాలకు గాను 11 నియోజకవర్గాల అభ్యర్థు గెలుపు కోసం దాదాపు 30 రోజులు రాత్రింబ వలు కష్టపడి వారి గెలుపుకై ప్రధాన పాత్ర పోషించిన ఐ ఎన్ టి యు సి కార్యకర్తలకు,నాయకులకు ముఖ్యం గా సింగరేణి కార్మికులకు పేరు పేరున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రామగుండంలో 56 వేల ఓట్ల ఆధిక్యంతో మక్కాన్సింగ్ విజయ బావుటా... రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ జ్యోతి నగర్ డిసెంబర్ 3 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ రికార్డు బ్రేక్ ఓట్లతో భారీ మెజారిటీతో విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి ఎమ్మెల్యే కోరు కంటి చందర్ పై 56 వేల 25 ఓట్ల భారీ మెజారిటీతో విజయకేతనం ఎగురవేశారు ఒకప్పటి మేడారం ప్రస్తుత రామగుండం నియోజకవర్గంలోనే ఇది అత్యధిక మెజారిటీ. 2004లో మేడారంలో కొప్పుల ఈశ్వర్ టిఆర్ఎస్ తరపున రాష్ట్రంలోనే రెండవ స్థానంలో 46వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించగా ఆ రికార్డును బ్రేక్ చేస్తూ మక్కాన్సింగ్ కానీ విని ఊహించని రీతిలో 56వేల మెజారిటీ సాధించారు ఆయనకు లక్ష 432 ఓట్లు పోలుకాగా ఎమ్మెల్యే కోరుకొండ చందర్ కు 35,80 ఓట్లు పోలయ్యాయి బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణికి 12,88 ఓట్లు వచ్చాయి. 1998 నుంచి అప్పుడు రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం మక్కాన్సింగ్ ప్రయత్నించారు. దాదాపు టికెట్ వస్తుందనుకున్న సమయంలో ఆయనకు కాకుండా సోమారపు సత్యనారాయణకు టికెట్ దక్కింది. తిరిగి ఆయన రామగుండం నియోజకవర్గం జనరల్ కావడంతో 2009 నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ కు ప్రయత్నించారు. ఆ సమయంలో మైనారిటీ కోటాలో బాబర్ సలీం పాషా టికెట్ సాధించి ఓడిపోగా 2014లో సైతం మళ్లీ బాబర్ కి టికెట్ కేటాయించ పడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు ఇండిపెండెంట్గా 5 వ స్థానంలో నిలిచిన ఆయన 2018 లో టికెట్ సాధించి అనూహ్య పరిస్థితుల మధ్య మూడో స్థానంలో నిలిచారు. అప్పటినుండి సుమారు నాలుగు సంవత్సరాల పాటు ప్రజల్లోనే తిరుగుతూ పడిన కష్టానికి ఫలితం దక్కింది. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ సాధించి ఊహించని విధంగా తిరుగులేని మెజార్టీ సాధించారు. ప్రజలు ఏకపక్షంగా ఓట్లు వేయడం విశేషం. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ సాధించిన ఎమ్మెల్యేగా ఆయన మరో కొత్త రికార్డు సృష్టించనున్నారు.

## రఘునాథపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ సంబు రాలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) డిసెంబరు 3:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజార్టీ సాధించిన సందర్భంగా మండల కేంద్రంలోని వెహికల్ అండర్ పాస్ వద్ద సర్వీస్ రోడ్డుపై కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం విజయోత్సవ సం బరాలు జరుపుకున్నారు. సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకుడు గాదెమహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్తోనే రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన దీమా వ్యక్తం చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రంగు రాజు, రవి, శ్రీనివాస్,వెంకట రెడ్డి, కావటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో పొన్నం విజయ దుందుభి




**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 3 (అక్షరం న్యూస్):**(హుస్నాబాద్ నియోజవర్గంలో ఉత్కంఠ పోరుకు తెర పడింది. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఒడితల సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కి మధ్యన హెూరా హెూరీ పోరు జరిగింది. ఈ పోరు లో చివరికి పొన్నం ప్రభాకర్ విజయ కేతనం ఎగురవేశారు. తన ప్రత్యర్థి అయిన సతీష్ కుమార్ పై 19664 ఓట్ల మెజారిటీతో విజయం సాధించాడు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల ప్రజలు మార్పు కోరుకొని హస్తానికే జై జై లు పలికారు. బి ఆర్ ఎస్ తొమ్మిదేళ్ల పాలనకు ఓటుతో ప్రజలు స్వస్తి పలికారు.హుస్నాబాద్ నియోజవర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన పొన్నం ప్రభాకర్ కు నియోజవర్గ ప్రజలు అభినందనలు తెలిపారు. తన విజయానికి కృషి చేసిన ప్రజానీకానికి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పటేల్, హుస్నాబాద్ నియోజకవర్గ ఎన్నికల అధికారి బెన్షాలోమ్ ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని పొన్నం ప్రభాకర్ కు అందజేశారు. పొన్నం గెలుపుతో మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో హుస్నాబాద్ నియోజవర్గం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

## జుక్కల్ బాద్షాగా తోట లక్ష్మి కాంత రావు విజయం



**మద్నూర్ /డిసెంబర్ 03(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గం ఎన్నికల ఫలితాలు చివరి రౌండ్ వరకు ఉత్కంట గా కొనసాగింది. చివరి రౌండ్ వరకు కాంగ్రెస్ పుంజుకొని తోట లక్ష్మి కాంత రావు విజయం సాధించడం జరిగింది. ఎన్నికల ఫలితాలు ప్రారంభం నుండి ప్రస్తుత ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అతి స్వల్ప ఓట్లతో వ్యాత్యాసాలు ఏర్పడటం జరిగింది. చివరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంత రావు 1152 ఓట్లతో విజయం సాధించి జుక్కల్ బాద్షా గా నిలవాడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి జుక్కల్ నియోజక వర్గం ప్రజలు ఆశీర్వాదం తో కాంగ్రెస్ పార్టీ గెలుపొండటం జరిగింది. జుక్కల్ నియోజక వర్గం కు 15 సంవత్సరాలు వరుసగా 3 సార్లు ఎమ్మెల్యే గా షిండే విజయాలు సాధించడం జరిగింది. షిండే విజయ పరంపారాను కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి షిండే కు బ్రేకులు వేయడం జరిగింది. నియోజక వర్గం ప్రజలు మార్పుకు మద్దతు పలికి కాంత రావు విజయంలో భాగస్వామ్యం కావడం జరిగింది. జుక్కల్ నియోజక వర్గం అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం ప్రార్థనలతో విజయం అందించిన ప్రజలకు ప్రత్యక ధన్యవాదములు జుక్కల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు తెలిపారు.

# చెన్నూరు గడ్డపై చేతి గుర్తు వివేక్ కు పట్టం కట్టిన ప్రజలు






- 37,189 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యే గెలిచిన గడ్డం వివేక్
- కాంగ్రెస్ కు మొత్తం 85916 ఓట్లు
- బిఆర్ఎస్ బాల్క సుమన్ కు 50,431 ఓట్లు
- సింగరేణి గడ్డపై ఊరేగిన బాల్క సుమన్ ను ఇంటికి పంపిన వైనం
- సింగరేణి ఆగ్రహానికి గురైన బాల్క సుమన్ ఇకనైనా పద్ధతి మార్చుకో...
- సింగరేణి ప్రాంతంలో బెదిరింపులు,మోసాలు,అధికార దాహంతో,తక్కువ అంచనా వేసిన నీకు బుద్ధి చెప్పాం..
- సింగరేణి కోల్ బెల్టు ప్రాంతం అంటే ఏంటో ఇప్పటికైనా అర్థమైందా సుమన్?
- ఓటర్ల మనోభావాలు, ఆత్మగౌరవాలను, కించపరిచినందుకు ఓటు ద్వారా ఇచ్చిన తీర్పుపై అక్షరం ప్రత్యేక కథనం..

**మంచిర్యాలబ్యూరో, డిసెంబరు3, (అక్షరం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు సృష్టించే విధంగా చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వివేక్ వెంకటస్వామిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించారు.ఆ క్రమంలో చూస్తే..గత బి ఆర్ ఎస్ పార్టీ చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ అహంకారం,ఓర్వలేనితనం,ఆయన ముందు ఎంతటి వారైనా చేతిగట్టుకొని నిలుచుకునే విధంగా ఉండే ఆయన అధికార దాహంతో చేసిన ప్రవర్తన తీరు, ఇంకా బెదిరింపులను అన్నింటిని కూడా చాలావరకు ఓపిక పట్టి చెన్నూరు నియోజకవర్గ ప్రజలు ఆదివారం జరిగిన అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వివేక్ కు భారీ ఎత్తున ఓట్లు వేసి గెలిపించడంతో బాల్క సుమన్ను ఇంటికి వెళ్లిపొమ్మని ఓటుతో గట్టి బుద్ధి చెప్పారు.మంచిర్యాల పట్టణంలోని ముల్కల గ్రామంలో గల ఐజా కాలేజీలో మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు,మంచిర్యాల,బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున పకడ్బందీగా అధికారులు చేపట్టారు.అయితే మొదటి రౌండ్ నుంచి చివరి రౌండు వరకు కూడా వివేక్కు భారీ మెజార్టీతో ఓట్లు రావడం కనిపించింది.ఆ నేపథ్యంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకటస్వామికి 85916 ఓట్లు వచ్చాయి.అలాగే టిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ కు 50వేల 431 ఓట్లు వచ్చాయి.దాంతో బాల్క సుమన్ పై 36వేల 878 ఓట్ల మెజార్టీతో వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యేగా గెలిచారు.దాంతో వివేక్ వెంకటస్వామి గెలుపు కాయం కావడంతో చెన్నూరు నియోజకవర్గంలోని రామకృష్ణాపూర్ మందమర్రి పట్టణాలతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు పార్టీ అభిమానులు నాయకులు టపాకాయలు పేల్చుతూ నృత్యాలు చేస్తూ డిజె సౌండ్స్ మధ్య భారీ ఎత్తున సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు.ఆ తరుణంలో చెన్నూరు కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి బాల్క సుమన్ పై అధిక మెజార్టీతో గెలిచినట్లు ప్రచారం కావడంతో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు,అధికారులు,సింగరేణి కార్మికులు ఆ కార్మిక కుటుంబ సభ్యులు,మహిళలు,ముఖ్యంగా యువతి యువకులు,నిరుద్యోగులు అన్ని వర్గాల చిన్న పెద్ద వ్యాపారస్తులు,విద్యార్థులు,విద్యావంతులు, విజ్ఞానవంతులు సైతం వివేక్ గెలుపు పై సంతోషం వ్యక్తం చేశారు.అయితే బాల్క సుమన్ అధికారంలో ఉన్నప్పుడు చెలరేగిన ప్రవర్తన తీరు ఆయన యొక్క మితిమీరిన ఆత్మవిశ్వాసం ఎదుటి వాళ్లను గౌరవించకపోవడం కనీసం ఓట్లు వేసిన ప్రజల యొక్క కష్టసుఖాలు తెలుసుకోకపోవడం ఇంకా చాలా రకాలుగా ఎమ్మెల్యే అంటేనే భయపడే విధంగా చేసిన ఆయన ప్రవర్తన తీరు పట్ల ఓపిక నశించిన ప్రజల యొక్క కాలిన కడుపులు,మండిన గుండెలు,నిరుద్యోగుల చెప్పలేని మంట,విద్యావంతుల ఓపికతోనే ఇప్పటివరకు వేచి చూసిన ఆత్మగౌరవంతో తమకున్న పరువు ప్రతిష్టలను కాపాడుకోవడం కోసం చెన్నూరు ఎమ్మెల్యేగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని భారీ మెజార్టీతో గెలిపించినట్లు ఓటరు మహాశయులు తమదైన శైలిలో తెలిపారు.



# జిల్లా నుండి ఒకే ఒక్కడిగా..

- సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ఘనవిజయం
- కనీసం బిఆర్ఎస్ సీఎం సొంత జిల్లాలో సత్తా చాటాలని చూపిన బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ
- జిల్లాలో అసమానతకు గురైన హుస్నాబాద్ అసెంబ్లీ ఓటర్ల అనూహ్య తీర్పు
- జిల్లా నుండి పొన్నం ప్రభాకర్ కు మంత్రి పదవి వచ్చే ఛాన్స్...!





**తెలంగాణ ముఖ్యమంత్రిగా కొనసాగిన సీఎం కేసీఆర్ సొంత జిల్లాలో అణిచివేతకు, అసమానతకు గురైన హుస్నాబాద్ ఓటర్ల నుండి పరిణితి చెందిన తీర్పు వెలువడింది.** హుస్నాబాద్ నుండి పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి విడుదల సతీష్ కుమార్ మీద పొన్నం ప్రభాకర్ 19,344 ఓట్ల ఆదిక్యంతో ఘన విజయం సాధించారు. గత పది సంవత్సరాలుగా హుస్నాబాద్ సిద్దిపేట సీఎం సొంత జిల్లాలో ఉన్నప్పటికీ అనేక రకాలుగా వివక్షకు అనిచివేతకు గురైంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. జిల్లాలో కేవలం సిద్దిపేట మరియు గజ్వేల్ మాత్రమే గత పాలకులు తమ కంచుకోటలుగా నిర్మించుకోవడానికి తాపత్రయపడ్డారే తప్ప హుస్నాబాద్ లో ఎలాంటి అభివృద్ధి కి ఆలోచించలేకపోయారు. హుస్నాబాద్ నుండి పది సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న విడుదల సతీష్ కుమార్ కి బలంగా తన గలాన్ని అధిష్టానం వద్ద వినిపించేంత సత్త లేకపోవడం ఇక్కడ పెద్ద మైనస్ గా మారిపోయింది. దాంతో సహజంగానే జిల్లాలో హుస్నాబాద్ నియోజకవర్గం వెనుకబాటుతనానికి గురైంది. అలాగే గౌరెల్లి ప్రాజెక్ట్ నిర్వాసితుల విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు తో ప్రజా ఆగ్రహానికి గురయ్యారు. మొత్తం హుస్నాబాద్ నియోజకవర్గంలో 2,5017 ఓట్లు పోల్ కాగా.. కాంగ్రెస్ కి 99769 ఓట్లు వచ్చాయి. గత అధికార బి ఆర్ ఎస్ కి 80228 ఓట్లు వచ్చాయి. బిఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ పై 19344 ఓట్ల మెజార్టీతో పొన్నం గెలుపొందారు. ఇక మిగతా విపక్షాలైన బిజెపి కి 8228 ఓట్ల తో స్వతంత్ర అభ్యర్థికి రమేష్ కు 5097 ఓట్ల తో డిపాజిట్ కోల్పోయారు.

**పొన్నంకు మంత్రి పదవి చాన్స్.. సామాజిక వర్గ పరంగా చూసుకుంటే డిప్యూటీ సీఎం కి కూడా అర్హుడే..**

సిద్దిపేట జిల్లా నుండి ఒకే ఒక్కడుగా హుస్నాబాద్ నియోజకవర్గం నుండి గెలిచిన పొన్నం ప్రభాకర్ ని మంత్రివర్గంలో తీసుకునే అవకాశం ఉంది. అంతేకాకుండా కెసిఆర్ సొంత జిల్లాలో కెసిఆర్ ను మరియు హరీష్ రావుకి చెక్ పెట్టాలంటే ఇక్కడి నుండి ఒక మెయిన్ పవర్ సెంటర్ రావాల్సిన అవసరం ఉంది. పొన్నం ప్రభాకర్ కి మంత్రి పదవి ఇవ్వడం వలన సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ ఉనికిని మరింత పెంచే అవకాశం ఉంటుంది. పొన్నం ప్రభాకర్ గతంలో కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ నుండి ఎంపీగా గెలిచి పనిచేసిన అనుభవం.. అలాగే తెలంగాణ కోసం తెలంగాణ ఎంపీల ఫోరం కన్వీనర్ గా పనిచేసి కొట్లాడిన తెగింపు. ఆంధ్ర ఎంపీ నుండి పెప్పర్స్ దాడిని ఎదుర్కొని గట్టిగా నిలబడిన ఈ గుండెకు రాజకీయ అనుభవం. ప్రజలతో మమేకం అయ్యే గుణం మంత్రి పదవి చేపట్టడానికి అదనపు అర్హతలుగా ఉపయోగపడతాయి. అలాగే సామాజిక సమీకరణాల దృష్ట్యా చూస్తే బీసీ వర్గం నుండి బలమైన నేతగా ఉన్నాం పొన్నం ప్రభాకర్ కి డిప్యూటీ సీఎం అయ్యే ఛాన్స్ కూడా ఉంది. ఏది ఏమైనప్పటికీ అనిచివేతకు గురయ్యే ప్రజల నుండి ఎన్నటికైనా తిరుగుబాటు తప్పదని హుస్నాబాద్ ఓటర్లు గట్టిగా బి ఆర్ ఎస్ కి రుచి చూపించారు. జిల్లా నుండి ఒకే ఒక్కడుగా హుస్నాబాద్ నుండి గెలిచిన పొన్నం ప్రభాకర్ తమ చిరకాల ఆకాంక్షలు నెరవేర్చుతారని ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారు.

● హుస్నాబాద్/సిద్దిపేట (అక్షరంన్యూస్)